# పల్లె వెలుగు

తెలుగు జాతీయ దిన పత్రిక

అవినీతిపై నిఘా

RNI-APTEL/2012/46499

GST No:-37ACDFM5465G1Z1

సంపుటి : 14 సంచిక : 344 తెలంగాణ ఆంధ్రప్రదేశ్ ఎడిటర్ : మహేష్ యాదవ్ 03-12-2025 పేజీలు : 12 వెల రూ.3/


## భూసేకరణకు ఉత్తర్వులు జారీ



### అమరావతిలో రెండో విడత

# ల్యాండ్ పూలింగ్..

- ఏడు గ్రామాల్లో 16,666 ఎకరాల సమీకరణకు ఉత్తర్వులు జారీ
- అమరావతి, తుళ్లూరు మండలాల పరిధిలో భూముల సేకరణ
- ప్రక్రియ వేగవంతం చేయాలని సీఆర్‌డీఏకు ప్రభుత్వ ఆదేశం

**అమరావతి**

ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి నిర్మాణంలో మరో కీలక ముందడుగు పడింది. రెండో విడత భూ సమీకరణకు (ల్యాండ్ పూలింగ్) రాష్ట్ర ప్రభుత్వం పచ్చజెండా ఊపింది. ఈ మేరకు ఏడు గ్రామాల్లో భూములను సమీకరించేందుకు అధికారికంగా ఉత్తర్వులు జారీ చేసింది. ఈ ప్రక్రియను చేపట్టాలని సీఆర్‌డీఏ కమిషనర్‌ను ఆదేశిస్తూ పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి ఎస్. సురేశ్ కుమార్ ఉత్తర్వులను విడుదల చేశారు. రెండో విడతలో భాగంగా రాజధాని

మిగతా 2లో



## పవన్ కల్యాణ్‌పై తెలంగాణ నేతల ఆగ్రహం

- స్పందించిన జనసేన పార్టీ
- పవన్‌కల్యాణ్ వ్యాఖ్యలను వక్రీకరించవద్దని విజ్ఞప్తి
- రాజోలులో పవన్ కల్యాణ్ చేసిన వ్యాఖ్యలపై తెలంగాణ నేతల ఆగ్రహం
- సుహృద్భావ వాతావరణం నెలకొన్న తరుణంలో ఇలాంటి మాటలు వద్దన్న జనసేన

ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి, జనసేన పార్టీ అధినేత పవన్ కల్యాణ్ చేసిన వ్యాఖ్యలను వక్రీకరించవద్దని జనసేన పార్టీ విజ్ఞప్తి చేసింది. ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేసింది. రాజోలు నియోజకవర్గంలో పర్యటించిన సమయంలో రైతులతో ముచ్చటిస్తూ చెప్పిన మాటలను వక్రీకరిస్తున్నారని ఆ ప్రకటనలో జనసేన పేర్కొంది.

2



## జైలులో ఇమ్రాన్‌ఖాన్ క్షేమం

ప్రభుత్వ అనుమతితో జైలును సందర్శించిన సోదరి

వివరాలు 2 లో..

### త్వరలోనే ఆర్టీసీకి

# 1000 ఈవీ బస్సులు

- సీఎం చంద్రబాబు విద్యుత్ శాఖపై సీఎం చంద్రబాబు సమీక్ష
- ప్రభుత్వ భవనాలపై సౌర ఫలకాల ఏర్పాటుకు ముఖ్యమంత్రి ఆమోదం
- వినియోగదారుడే విద్యుత్ ఉత్పత్తిదారుగా మారే విధానాలకు ప్రోత్సాహం
- గత ప్రభుత్వ పీపీఏల రద్దుతో ప్రజలపై రూ.9 వేల కోట్ల భారం పడిందన్న సీఎం



**అమరావతి**

రాష్ట్రంలో పర్యావరణ హితమైన రవాణాను ప్రోత్సహించేందుకు ఆర్టీసీకి త్వరలోనే వెయ్యి ఎలక్ట్రిక్ బస్సులను కొనుగోలు చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశించారు. రాబోయే ఐదేళ్లలో ఆర్టీసీ బస్సులన్నింటినీ ఈవీలుగా మార్చాలని లక్ష్యంగా పెట్టుకోవాలన్నారు. దీనికి అనుబంధంగా రాష్ట్రవ్యాప్తంగా 5 వేల ఈవీ ఛార్జింగ్ స్టేషన్లను ఏర్పాటు చేయాలని సూచించారు. మంగళవారం నాడు సచివాలయంలో విద్యుత్ శాఖపై నిర్వహించిన

మిగతా 2లో

## ప్రతిష్టంభనకు తెర

ఎస్ఐఆర్‌పై చర్చించేందుకు అధికార ఎన్డీయే అంగీకారం

8న వందేమాతరం, 9న ఎన్నికల సంస్కరణలపై చర్చ

స్పీకర్ నేతృత్వంలో జరిగిన బీఏసీ భేటీలో నిర్ణయం

ఇక సజావుగా సభలు: కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు

పార్లమెంటు సమావేశాల రెండో రోజూ గందరగోళం






## జనరల్ కోచ్‌లలోనూ దిండ్లు..బెడ్ షీట్లు

చైన్నై రైల్వే డివిజన్‌లో జనవరి నుంచి అమలు

వివరాలు 6 లో..

## ప్రధాని కార్యాలయం సౌత్ బ్లాక్ పేరు మార్పు

సేవాతీర్థ్‌గా మారుస్తూ కేంద్రం ఉత్తర్వులు

రాజ్‌భవన్‌ల పేర్లు లోక్‌భవన్‌లుగా మార్పు

2




# కొట్టాలన్నంత కోపం ఉండేది

- సీఎం కాకముందు చాలా మందిపై అలా అనిపించేది.. సీఎం అయ్యాక అది వృథా అనిపించింది
- ఈ సమస్య రాహుల్‌గాంధీకీ తప్పలేదు - ఆ కుటుంబంపైనే జీ23 పేరుతో పేపర్లు
- డీసీసీ చీఫ్‌లకు 6 నెలలు ప్రొబేషనరీ - నిర్లక్ష్యాన్ని ఉపేక్షించం: సీఎం రేవంత్‌రెడ్డి

**హైదరాబాద్**

సీఎం రేవంత్‌రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. తాను సీఎంను కాకముందు చాలా మందిపై.. గదిలో పడేసి కొట్టాలన్నంత కోపం ఉండేదని అన్నారు. సీఎం అయ్యాక అది వృథా అనిపించిందని, అన్నీ మరిచిపోయి రాష్ట్ర అభివృద్ధి కోసం పని చేస్తున్నానని తెలిపారు. రాజకీయాల్లో కాళ్లలో కట్టె పెట్టడమన్నది

మిగతా 2లో



## జనరల్ కోచ్‌లలోనూ దిండ్లు..బెడ్ షీట్లు

**చెన్నై,డిసెంబర్ 2**

రైల్వే ప్రయాణికులకు గుడ్ న్యూస్.. రైల్వే ప్రయాణికుల కోసం కొత్త సేవలను అందుబాటులోకి తెచ్చింది రైల్వే శాఖ. ఇప్పటివరకు ఏసీ కోచ్ లలో మాత్రమే అందుబాటులో ఉన్న బెడ్ షీట్లు, పిల్లోస్ సౌకర్యం.. ఇప్పుడు నాన్ ఏసీ స్లీపర్ కోచ్ లలో కూడా అందుబాటులోకి రానుంది. తొలిసారి దక్షిణ రైల్వే పరిధిలోని చెన్నై రైల్వే డివిజన్ బెడ్ షీట్లు, పిల్లోస్ ను అందిస్తోంది. ఈ సౌకర్యాన్ని ఆన్ డిమాండ్ ఆన్ పేమెంట్ మోడ్ లలో పొందవచ్చు. ప్రయాణికులకు మెరుగైన సేవలందిచే క్రమంలో దక్షిణ రైల్వే చెన్నై డివిజన్ నాన్ ఏసీ కోచ్ లలో స్లీపర్ క్లాస్ ప్రయాణికులకు జనవరి 1 నుంచి దిండ్లు, బెడ్ షీట్లు అందించనున్నట్లు ప్రకటించింది. ఎంపిక చేసిన పది రైళ్లలో మూడేళ్ల పాటు ఈ కొత్త సౌకర్యాలను అమలు చేస్తారు. గతంలో ఎసి కోచ్ లలో మాత్రమే ఈ సౌకర్యం ఉండేది. వర్షాకాలం, శీతాకాలంలో రిలాక్స్ , పరిశు భ్రమైన ప్రయాణాన్ని ప్రయాణికులకు అందించడమే లక్ష్యంగా రైల్వే శాఖ పనిచేస్తోంది.

## పవన్ కల్యాణ్‌పై తెలంగాణ నేతల ఆగ్రహం

ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి, జనసేన పార్టీ అధినేత పవన్ కల్యాణ్ చేసిన వ్యాఖ్యలను వక్రీకరించవద్దని జనసేన పార్టీ విజ్ఞప్తి చేసింది. ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేసింది. రాజోలు నియోజకవర్గంలో పర్యటించిన సమయంలో రైతులతో ముచ్చటిస్తూ చెప్పిన మాటలను వక్రీకరిస్తున్నారని ఆ ప్రకటనలో జనసేన పేర్కొంది. ఇరు రాష్ట్రాల మధ్య సుహృద్భావ వాతావరణం నెలకొన్న తరుణంలో ఇలా మాటలను వక్రీకరించవద్దని విజ్ఞప్తి చేసింది. ఇటీవల రాజోలు నియోజకవర్గంలో పవన్ కల్యాణ్ తెలంగాణ నాయకుల దిష్టి తగలడం వల్లనే కొబ్బరితోటలు ఎండిపోయాయని వ్యాఖ్యానించారు. ఆయన చేసిన వ్యాఖ్యలపై తెలంగాణ నాయకులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ మంత్రులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, వాకిటి శ్రీహరి, పొన్నం ప్రభాకర్, కాంగ్రెస్ ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, కాంగ్రెస్ ఎమ్మెల్సీలు బల్మూరి వెంకట్, అద్దంకి దయాకర్ తదితరులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆయన వెంటనే క్షమాపణ చెప్పాలని తెలంగాణ నాయకుల నుంచి డిమాండ్లు వినిపించాయి. ఈ క్రమంలో జనసేన నుంచి ఈ ప్రకటన వెలువడింది.

## అమరావతిలో రెండో విడత ల్యాండ్ పూలింగ్..

మొదటిపేజీ తరువాయి

పరిధిలోని అమరావతి, తుళ్లూరు మండలాల్లో మొత్తం 16,666.57 ఎకరాల భూమిని సమీకరించనున్నారు. ఇందులో 16,562.52 ఎకరాలు పట్టా భూములు కాగా, 104.01 ఎకరాలు అసైన్డ్ భూములుగా ఉన్నాయి. ఈ సమీకరణ పూర్తయ్యాక, అదనంగా 3,828.30 ఎకరాల ప్రభుత్వ భూమి కూడా అందుబాటులోకి వస్తుంది. దీంతో రాజధాని అభివృద్ధి పనుల కోసం మొత్తం 20,494 ఎకరాలు సిద్ధం కానున్నాయి.

**సమీకరించనున్న భూముల వివరాలు:**

అమరావతి మండలం (7,465 ఎకరాలు): వైకుంఠపురం, పెద్దమద్దూరు, ఏంద్రాయి, కర్లపూడి లేమల్లే గ్రామాల్లో భూములను సమీకరించనున్నారు.

తుళ్లూరు మండలం (9,097 ఎకరాలు): వడ్లమాను, హరిశ్చంద్రాపురం, పెద్దపరిమి గ్రామాల్లో భూ సమీకరణ చేపట్టనున్నారు.

భూ సమీకరణ ప్రక్రియను వేగవంతం చేసి, తదుపరి చర్యలు తీసుకోవాలని సీఆర్‌డీఏ కమిషనర్‌కు ప్రభుత్వం స్పష్టమైన ఆదేశాలు ఇచ్చింది. ఇప్పటికే మొదటి విడతలో భూములను సమీకరించగా, ఇప్పుడు రెండో విడత కూడా పూర్తయితే అమరావతిలో మౌలిక వసతుల నిర్మాణానికి అవసరమైన భూమి పెద్ద ఎత్తున అందుబాటులోకి వస్తుందని అధికారులు భావిస్తున్నారు.

## ప్రతిష్ఠంభనకు తెర

**న్యూఢిల్లీ, డిసెంబరు 2**

పార్లమెంట్ శీతాకాల సమావేశాలు సజావుగా సాగేందుకు అధికార, విపక్షాల మధ్య సయోధ్య కుదిరింది. ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ(ఎసఐఆర్)పై చర్చకు కేంద్రం అంగీకరించడంతో ప్రతిష్టంభనకు తెరపడింది. అయితే.. ఎస్ఐఆర్‌పై ప్రత్యేకంగా కాకుండా మొత్తంగా ఎన్నికల సంస్కరణలపై చర్చిస్తామని కేంద్రం స్పష్టతనిచ్చింది. ఎస్ఐఆర్‌పై అత్యవసరంగా చర్చించాల్సిందేనని విపక్షాలు పట్టుబట్టడంతో.. ఈ సెషన్ తొలిరోజులాగానే మంగళవారం సైతం ఉభయ సభల్లో వాయిదాల పర్వం కొనసాగింది. ఈ క్రమంలో లోక్‌సభ స్పీకర్ ఓంబిర్లా నేతృత్వంలో బిజినెస్ అడ్వయిజరీ కమిటీ(బీఏసీ) సమావేశం జరిగింది. భేటీ ముగిసిన అనంతరం పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి రిజిజు 'ఎక్స్' వేదికగా ఒక పోస్టు పెట్టారు. ఎన్నికల సంస్కరణలపై డిసెంబరు 9న చర్చించనున్నట్టు ఆయన ఆ పోస్టులో తెలిపారు. "డిసెంబర్ 8వ తేదీ సోమవారం మధ్యాహ్నం 12 గంటల నుంచి జాతీయ గీతం 'వందేమాతరం' 150వ వార్షికోత్సవంపై.. డిసెంబర్ 9వ తేదీ మంగళవారం మధ్యాహ్నం 12 గంటల నుంచి ఎన్నికల సంస్కరణలపై లోక్‌సభలో చర్చించాలని నిర్ణయించాం" అని వివరించారు. ఎన్నికల సంస్కరణలపై అవసరమైతే రెండో రోజూ చర్చించేందుకు అధికారపక్షం అంగీకరించిందని కాంగ్రెస్ చీఫ్ విప్ కె.సురేష్ మీడియాకు తెలిపారు. బీఏసీ సమావేశం అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. పార్లమెంట్ శీతాకాల సమావేశాల్లో రెండోరోజూ వాయిదాల పర్వం కొనసాగింది. ఎస్ఐఆర్ అంశం ఉభయసభలనూ కుదిపేసింది. ఎస్ఐఆర్‌పై చర్చించాలని పట్టుబడుతూ మంగళవారం సైతం విపక్షాలు ఆందోళనను కొనసాగించాయి. ఉదయం 11 గంటలకు లోక్‌సభ ప్రారంభం కాగానే స్పీకర్ ఓం బిర్లా.. జార్జియన్ పార్లమెంట్ అధ్యక్షులు షల్వా పాపువాష్విలీ నేతృత్వంలోని జార్జియా పార్లమెంట్ బృందానికి స్వాగతం తెలిపారు. ఇంతలోనే.. ఎస్ఐఆర్‌పై ప్రతిపక్షం పట్టుబట్టడంతో కేవలం 16 నిమిషాల్లోనే సభను మధ్యాహ్నం 12 గంటల వరకూ వాయిదా వేశారు.

# త్వరలోనే ఆర్టీసీకి 1000 ఈవీ బస్సులు

మొదటిపేజీ తరువాయి

ఉన్నతస్థాయి సమీక్షలో ముఖ్యమంత్రి పలు కీలక ఆదేశాలు జారీ చేశారు. రాష్ట్రంలో విద్యుత్ డిమాండ్‌కు అనుగుణంగా నాణ్యమైన, నిరంతరాయ విద్యుత్ సరఫరా ఉండేలా చూడాలని అధికారులను ఆదేశించారు. రాష్ట్రంలోని ఫెర్రో అల్లాయ్స్ పరిశ్రమలకు మరో ఏడాది పాటు ప్రోత్సాహకాలను పొడిగిస్తూ ముఖ్యమంత్రి చంద్రబాబు కీలక నిర్ణయం తీసుకున్నారు. ఈ నిర్ణయంతో ప్రభుత్వంపై సుమారు రూ.1,053 కోట్ల భారం పడనుంది. రాష్ట్ర పారిశ్రామిక రంగంలో కీలకమైన ఈ పరిశ్రమలకు అండగా నిలవాలనే ఉద్దేశంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆయన ప్రకటించారు. రిజర్వాయర్ల వద్ద పంప్డ్ స్టోరేజీ ప్రాజెక్టుల (పీఎస్పీ) ఏర్పాటు అవకాశాలను పరిశీలించాలని, ఇందుకు జెన్‌కో, జలవనరుల శాఖ అధికారులు సంయుక్తంగా అధ్యయనం చేయాలని ఆదేశించారు.

### 60 రోజుల్లోనే పనులు ప్రారంభం కావాలి

రాష్ట్రాన్ని ఒక 'న్యూ ఎనర్జీ హబ్'గా మార్చాలని ఆకాంక్షించిన చంద్రబాబు, ఇంటిగ్రేటెడ్ క్లీన్ ఎనర్జీ (ఐస్) పాలసీ కింద ఒప్పందాలు కుదుర్చుకున్న సంస్థలు 60 రోజుల్లోనే తమ పనులను ప్రారంభించేలా చూడాలని అధికారులకు స్పష్టం చేశారు. విద్యుత్ కొనుగోళ్ల భారాన్ని తగ్గించుకునేందుకు ఇతర రాష్ట్రాలతో 'పవర్ స్వాపింగ్' ఒప్పందాలు చేసుకోవాలని సూచించారు.

### గత ప్రభుత్వ నిర్ణయాలతో రూ.9 వేల కోట్ల భారం

గత పాలకుల అనాలోచిత నిర్ణయాల వల్ల విద్యుత్ వ్యవస్థ అస్తవ్యస్తంగా మారిందని చంద్రబాబు విమర్శించారు. విద్యుత్ కొనుగోలు ఒప్పందాల (పీపీఏ) రద్దు నిర్ణయంతో ప్రజలపై రూ.9 వేల కోట్ల భారం పడిందని, విద్యుత్‌ను వినియోగించుకోకుండానే కంపెనీలకు ఆ ప్రజాధనాన్ని చెల్లించాల్సి వచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక, సమర్థ నిర్వహణ ద్వారా విద్యుత్ ఛార్జీలు పెంచకుండానే ఆ భారాన్ని సున్నాకు తగ్గించగలిగామని వివరించారు. ఈ సమీక్షలో మంత్రి గొట్టిపాటి రవికుమార్, సీఎస్ కె.విజయానంద్, ట్రాన్స్‌కో, జెన్‌కో, డిస్కమ్‌ల సీఎండీలు పాల్గొన్నారు.

# కొట్టాలన్నంత కోపం ఉండేది

సహజమని, అది గేమ్ రూల్ అని పేర్కొన్నారు. దీనిని సమస్యగా చూడొద్దని, కట్టెను తీసేసుకుని ముందుకు పోవాలని కొత్తగా నియమితులైన డీసీసీ అధ్యక్షులకు సూచించారు. స్వయంగా రాహుల్‌గాంధీకే ఈ సమస్య ఉందని, దేశం కోసం ప్రాణత్యాగం చేసిన కుటుంబంపైనే జీ 23 పేరుతో సంతకాలు చేసి కాగితాలు పెడుతున్నారని తెలిపారు. మంగళవారంగాంధీభవన్‌లో టీపీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్‌గౌడ్ అధ్యక్షుతన జరిగిన టీపీసీసీ కార్యవర్గ సమావేశంలో సీఎం మాట్లాడారు. జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు కావడమన్నది అంత సులవైన విషయం కాదని, ఇది పార్టీ ఇచ్చిన గొప్ప బాధ్యత అని అన్నారు. కొత్త అధ్యక్షులు సీనియర్ నాయకుల ఇళ్లకు వెళ్లి సహకరించాల్సందిగా కోరాలని, నామోషీగా భావించవద్దని సూచించారు. తనకు పీసీసీ అధ్యక్ష బాధ్యతలు ఇచ్చినప్పుడు ఎంత మంది సీనియర్ నేతల ఇళ్లకు వెళ్లి కలిశానో గుర్తు చేశారు. డీసీసీ అధ్యక్ష బాధ్యతల నిర్వహణలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే ఉపేక్షించేది లేదన్నారు. "మన హిందువుల్లోనే ఒక్కొక్కరికి ఒక్కో దేవుడిపై నమ్మకం ఉంటుంది. పెళ్లి చేసుకోనివారికి హనుమంతుడు ఉన్నాడు. రెండు పెళ్లిళ్లు చేసుకునే వారికి ఇంకో దేవుడున్నాడు. మందు తాగేవారికి మరో దేవుడున్నాడు. ఎల్లమ్మ, పోచమ్మ, మైసమ్మ.. కల్లు పొయ్యాలె, కోడి కొయ్యాలె అనే వాళ్లకు ఉన్నరు. పప్పన్నం తినేటోళ్లకు కూడా దేవుడున్నడు. దేవుళ్ల విషయంలోనే ఏకాభిప్రాయం లేనప్పుడు జిల్లా కాంగ్రెస్ అధ్యక్ష నియామకంలో ఏకాభిప్రాయం ఉంటుందని నేను అనుకోను. కాంగ్రెస్ పార్టీ.. రకరకాల మనుషులు, మనస్తత్వాలను కలుపుకొనిపోయే పార్టీ" అని సీఎం రేవంత్ అన్నారు. కొత్త డీసీసీ అధ్యక్షులు అందరినీ సమన్వయం చేసుకుంటూ ముందుకెళ్లాలని సూచించారు.

### 6 నెలల ప్రొబేషనరీ పీరియడ్..

రాజకీయాల్లో ప్రజలకు పనులు చేయడమే కాకుండా.. చేసింది చెప్పుకోవాల్సిన అవసరమూ ఉందని సీఎం అన్నారు. ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ కార్యక్రమాలు, ప్రణాళికలను ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత డీసీసీ అధ్యక్షులదేనన్నారు. ఈ సందర్భంగా కొత్త డీసీసీ అధ్యక్షులకు ఆరు నెలల ప్రొబేషనరీ పిరియడ్ కింద తీసుకుందామంటూ రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇన్‌చార్జి మీనాక్షీ నటరాజన్‌కు రేవంత్‌రెడ్డి ప్రతిపాదించారు. వారి పనితీరుపై ప్రతి నెలా రిపోర్టు తీసుకుందామని, వాటి ఆధారంగా ఆయా డీసీసీలకు అధ్యక్షులుగా ఎవరు కొనసాగాలి, ఎవరు కొనసాగకూడదన్నది ఏఐసీసీ, మీనాక్షీ నటరాజన్, మహేశ్‌గౌడ్ నిర్ణయిస్తే బాగుంటుందని సూచించారు. దీనిపై మీనాక్షీ నటరాజన్.. స్పందిస్తూ గుజరాత్‌లో ఈ పద్ధతిని ఏఐసీసీ ఇప్పటికే ప్రారంభించిందన్నారు. ఇక్కడి డీసీసీ అధ్యక్షులకు ఆరు నెలలు సమయం ఇద్దామని, ఇచ్చిన పని సరిగా చేయకుంటే వేరే బాధ్యతలు అప్పగిద్దామని అన్నారు. కాగా, వచ్చే ఎన్నికల్లో రాహుల్‌గాంధీని ప్రధానిని చేసే బాధ్యత డీసీసీ అధ్యక్షులపై ఉందని సీఎం రేవంత్ అన్నారు. ప్రజా ప్రభుత్వం ఈ రెండేళ్లలో చేపట్టిన సంక్షేమ కార్యక్రమాలను ఇంటింటికీ తీసుకెళ్లే బాధ్యత డీసీసీ అధ్యక్షులు తీసుకోవాలని సీఎం రేవంత్ అన్నారు. "కేసీఆర్ మనకు రూ.8.11 లక్షల కోట్ల అప్పుతో ప్రభుత్వాన్ని అప్పగించారు. ఈ సంక్షోభాన్ని సరిదిద్దుకుంటూ రాష్ట్రాన్ని సంక్షేమం వైపునకు నడిపిస్తున్నాం. టోనీ బ్లెయిర్, సత్య నాదెళ్ల, ఆబీఐ మాజీ గవర్నర్ రఘురామరాజన్ వంటి మేధావులు.. తెలంగాణ రైజింగ్ 2047 విజన్ డాక్యుమెంట్లో ఇన్‌పుట్స్ ఇచ్చారు. ఫ్యూచర్ సిటీలో ఈ నెల 8, 9 తేదీల్లో నిర్వహించే గ్లోబల్ సమ్మిట్‌లో విజన్ డాక్యుమెంట్‌ను ఆవిష్కరిస్తాం" అని సీఎం చెప్పారు.

**పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో కమీషన్లే..**

పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో.. ఉన్న ఎయిర్ పోర్టుల్లో కమీషన్లు తీసుకోవడమే తప్ప.. కొత్తగా ఎయిర్‌పోర్టులు కట్టాలన్న ఆలోచన కేసీఆర్ చేయలేదని సీఎం రేవంత్ ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన రెండేళ్లలో కేంద్రం నుంచి వరంగల్, భద్రాద్రి, రామగుండం, ఆదిలాబాద్ ఎయిర్ పోర్టుల నిర్మాణానికి అనుమతులు తెచ్చుకున్నామని గుర్తు చేశారు. వరంగల్ ఎయిర్‌పోర్టుకు ఈ నెలాఖర్లో శిలాఫలకం వేసుకోబోతున్నట్లు చెప్పారు. మోదీ నుంచి చంద్రబాబు వరకు మాట్లాడి 12 లేన్ గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ వే, మచిలీపట్నం పోర్టు కనెక్టివిటీని ఏర్పాటు చేసుకోబోతున్నామని వివరించారు. కేంద్రంతో కొట్లాడి హైదరాబాద్-బెంగుళూరు గ్రీన్‌ఫీల్డ్ హైవేతోపాటు బుల్లెట్ ట్రైన్ మంజూరు చేయించుకున్నామని తెలిపారు. ప్రాథమికంగా ఒప్పుకున్నా.. ప్రధాని మోదీని కలిసి వినతిపత్రం ఇచ్చేందుకు ఢిల్లీకి వెళుతున్నట్లు పేర్కొన్నారు. రాష్ట్ర ప్రయోజనాల కోసం అడగడం మన బాధ్యత అని, ఇవ్వకుంటే తెలంగాణలో బీజేపీని ప్రజలు నేలమట్టం చేస్తారని అన్నారు. గతంలో ఇచ్చిన హామీ మేరకు ఈ నెల 7న తాను ఉస్మానియా వర్సిటీకి వెళుతున్నానని, అవసరమైన నిధులు మంజూరు చేస్తానని ప్రకటించారు. ఓయూను ప్రపంచ స్థాయిలో నిలబెట్టేందుకు ఎంతైనా ఖర్చు చేస్తామన్నారు.

**కోటి మంది మహిళలకు ఇందిరమ్మ చీరలు**

బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఏ అక్కకు బతుకమ్మ చీర ఇచ్చినా.. కేసీఆర్‌పై శాపనార్థాలు పెట్టారని సీఎం రేవంత్ అన్నారు. ప్రస్తుతం ఇందిరమ్మ చీర అందిన అక్కలు సంతోషంగా పండుగ చేసుకుంటుంటే.. అందనివారు తమకెందుకు ఇవ్వలేదంటూ అడుగుతున్నారని తెలిపారు. మొత్తం కోటి మంది ఆడబిడ్డలకు చీర రూపంలో ప్రభుత్వం సారె పెడుతోందన్నారు. గ్రామీణ ప్రాంతాల్లోని ప్రతి ఆడబిడ్డకూ ఇందిరమ్మ చీర అందేలా చూసే బాధ్యత డీసీసీ అధ్యక్షులదేనన్నారు. ఇక నేషనల్ హెరాల్డ్ పత్రికకు సంబంధించి సోనియా, రాహుల్‌గాంధీలపై మరో ఎఫ్ఐఆర్ నమోదును ఖండిస్తూ పీసీసీ కార్యవర్గం తీర్మానాన్ని ఆమోదించింది. ఈ అంశంపై సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ ఓటు చోరీ అంశం నుంచి ప్రజల దృష్టిని మరల్చేందుకే సోనియా, రాహుల్‌లపై మనీ ల్యాండరింగ్ కేసులు పెట్టి వేధిస్తున్నారని మండిపడ్డారు. దీనిపై ఎక్కడిదాకైనా పోరాడతామనే సందేశాన్ని ప్రధాని మోదీకి ఇవ్వదలచుకున్నామని చెప్పారు. మీనాక్షీ నటరాజన్ మాట్లాడుతూ కొత్త డీసీసీ అధ్యక్షుల ఎంపిక నిష్పాక్షికంగా, శాస్త్రీయంగా జరిగిందన్నారు. సీఎం రేవంత్ రెడ్డి, పీసీసీ చీఫ్ మహేశ్‌గౌడ్ ఎవరి పేరునూ ప్రతిపాదించలేదని, కేవలం ప్యానల్ ద్వారా మాత్రమే ఎంపిక జరిగిందని స్పష్టం చేశారు. డీసీసీల పనితీరు ఆధారంగా ప్రభుత్వంలో సముచిత స్థానం లభిస్తుందన్నారు. పీసీసీ చీఫ్ మహేశ్‌గౌడ్ మాట్లాడుతూ.. కేసీఆర్ శకం ముగిసి పోయిందని, వాటాల పంచాయతీలో తేడాల వల్లనే ఆ కుటుంబంలో కొట్లాట జరుగుతోందని వ్యాఖ్యానించారు. పది రోజుల్లో కార్పొరేషన్లతోపాటుగా పెండింగ్ పదవులనూ భర్తీ చేయనున్నట్లు చెప్పారు. మెజారిటీ డీసీసీ అధ్యక్ష పదవులు బీసీలకే దక్కాయన్నారు. మంత్రులు కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, వాకిటి శ్రీహరి, సీతక్క, టీపీసీసీ కార్యవర్గ సభ్యులు, జిల్లా, పట్టణకాంగ్రెస్ కమిటీల అధ్యక్షులు పాల్గొన్నారు.

## ప్రధాని కార్యాలయం సౌత్ బ్లాక్ పేరు మార్పు

**న్యూఢిల్లీ,డిసెంబర్ 2**

తెలంగాణలోని రాజ్ భవన్ పేరు మారింది. రాజ్ భవన్ ను లోక్ భవన్ గా పేరు మార్చారు. అన్ని రాష్ట్రాల్లో రాజ్ భవన్‌లను లోక్ భవన్ లుగా మార్చాలని కేంద్రం ఉత్తర్వులు జారీ చేయడంతో పేరును మార్చారు. ప్రధాన మంత్రి కార్యాలయం భవనం పేరును కేంద్రం ప్రభుత్వం మార్చింది. దశాబ్దాలుగా సౌత్ బ్లాక్ లో కొనసాగుతున్న ప్రధాన మంత్రి కార్యాలయాన్ని ఆధునీకరించి దాని పేరును సేవా తీర్థ్ గా మారుస్తూ కేంద్రం నిర్ణయం తీసుకుంది. ఇప్పటికే గవర్నర్ల అధికారిక నివాసం రాజ్ భవన్ ను లోక్ భవన్ గా మార్చాలని కేంద్రం సూచించిన సంగతి తెలిసిందే.. ఈ మేరకు పశ్చిమబెంగాల్,తమిళనాడు, గుజరాత్, అస్సాం, కేరళ, త్రిపుర, ఒడిశా రాజ్ భవన్ లను లోక్ భవన్ లుగా మార్చారు. ఇపుడు తెలంగాణ రాజ్ భవన్ పేరు మారింది.

## జైలులో ఇమ్రాన్ ఖాన్ క్షేమం

**లాహోర్,డిసెంబర్ 2**

పాకిస్థాన్ మాజీ ప్రధానమంత్రి ఇమ్రాన్ ఖాన్ మృతిచెందారంటూ వచ్చిన వదంతులకు ఎట్టకేలకు తెరపడింది. ఆయన జైల్లో సురక్షితంగానే ఉన్నారని సోదరి ఉజ్మా ఖానుమ్ తెలిపారు. అయితే, మానసికంగా వేధిస్తున్నట్లు ఆరోపించారు. ఇమ్రాన్‌ను కలిసేందుకు అనుమతించా లంటూ పెద్ద ఎత్తున ఆందోళనలు చెలరేగిన విషయం తెలిసిందే. దీంతో ఉజ్మాతో పాటు ఓ లాయర్ ఆయన్ని కలిసేందుకు జైలు అధికారులు మంగళవారం అనుమతించారు. కొన్నిరోజులుగా ఇమ్రాన్ మరణించారంటూ సోషల్ మీడియాలో పెద్ద ఎత్తున వదంతులు వ్యాపించిన విషయం తెలిసిందే. వీటన్నింటినీ అక్కడి ప్రభుత్వం ఖండించింది. అయినప్పటికీ.. ఆయన్ని చూపించాలని, ఆరోగ్య పరిస్థితిపై వివరాలు వెల్లడించాలని మద్దతుదారులు డిమాండ్ చేశారు. ఇమ్రాన్‌ను కలిసేందుకు అనుమతించాలని కుటుంబ సభ్యులు కోరారు. అందుకు జైలు అధికారులు మంగళవారం వరకూ నిరాకరిస్తూ వచ్చారు. దీంతో ఇమ్రాన్ పార్టీ పాకిస్థాన్ తెహ్రీక్ ఏ ఇన్సాఫ్ కార్యకర్తలు పెద్ద ఎత్తున ఆందోళనలు చేపట్టారు. ఈ పరిణామాల నేపథ్యంలోనే ఇమ్రాన్‌ను కలిసేందుకు అధికారులు అనుమతించారు.

# గుర్తుతెలియని మృతదేహం లభ్యం

**భూపాలపల్లి డిసెంబర్ 02 పల్లె వెలుగు ప్రతినిధి:**



జయశంకర్ జిల్లా భూపాలపల్లి శివారు చెరువులో మంగళవారం గుర్తు తెలియని మృతదేహం లభ్యమైనట్లు ఎస్సై సాంబమూర్తి తెలిపారు.వివరాలిలా ఉన్నాయి. భూపాలపల్లి పట్టణంలోని జవహర్ నగర్ కాలనీ శివారు బొబ్బుగడి చెరువులో మృతదేహం ఉన్నట్లు సమాచారం అందడంతో అక్కడికి వెళ్లి పరిశీలించినట్లు ఎస్సై తెలిపారు. ప్రమాదవశాత్తు చెరువులో పడి చనిపోయాడా.. లేక ఎవరైనా హత్య చేసి పడేశారా.. లేక ఆత్మహత్య చేసుకున్నాడా అనే కోణంలో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. ఆకుపచ్చ టీషర్టు, నలుపు రంగు లోయరు, ఎరుపు కలర్ ఫుల్ డ్రాయర్, చేతికి రెండు వరుసల దేవుని దండ కలిగి ఉన్న మృతుని వయసు సుమారు 40 నుండి 50 సంవత్సరాల మధ్యలో ఉంటుందని, తెలుపు గడ్డము, తెల్లటి తల వెంట్రుకలు కలిగి ఉన్నాడని, బ్రౌన్ కలర్ సాక్సులు ధరించి ఉన్నాడని ఎవరైనా గుర్తు పడితే ఈ 8712658120, 8712658121, 8712658142 నెంబర్లకు తెలియజేయాలని భూపాలపల్లి ఎస్సై సాంబమూర్తి కోరారు

# వ్యర్థాలను వేరు చేయడం వల్ల పర్యావరణ కాలుష్యం తగ్గుతుంది

**-డాక్టర్ ఎంవి సుబ్రహ్మణ్యం**



**నంద్యాల . డిసెంబర్ 02 . (పల్లె వెలుగు ):** నంద్యాల శాంతిరాం ఇంజనీరింగ్ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో కళాశాల సమీపంలోని వడ్డుగండ్ల గ్రామం నందు రెండవ రోజు స్పెషల్ క్యాంపు నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎం వి సుబ్రహ్మణ్యం తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా వ్యర్థ పదార్థాలను నివారించి వాటిని తడి చెత్త మరియు పొడి చెత్తగా విభజించడం, పరిశుభ్రత మొదలగు వాటిపై ర్యాలీ నిర్వహించి గ్రామస్తులకు సూచించినట్లు తెలియజేశారు. వ్యర్థాలను వేరు చేయడం వల్ల పర్యావరణ కాలుష్యం తగ్గుతుందని, భూమిలో కలిసే చెత్త పరిమాణం తగ్గడం వలన వ్యర్థాల నుండి వనరులను తిరిగి పొందే అవకాశం ఉంటుందని తెలిపారు. రీసైక్లింగ్ రేటును మెరుగుపరచడం మరియు ఆరోగ్యకరమైన వాతావరణంపై దృష్టి పెట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ నాగరాజు, ఇంచార్జ్ శ్రీహరి, నీటి సంఘం ప్రెసిడెంట్ మోహన్ కుమార్, మరియు వాలంటీర్లు పాల్గొన్నారు.

# ఆల్ మేవా ఏపీ డిమాండ్

**-11,000 వెల్ఫేర్ & ఎడ్యుకేషన్ అసిస్టెంట్ల భవిష్యత్తు రక్షించాలి**



**పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో**

నంద్యాల గిర్నాథ్ సెంటర్‌లోని ఎస్ పి ఆర్ ట్యుటోరియల్ లో జరిగిన ఆల్ మేవా, ఏపీ, రాష్ట్ర సమావేశంలో రాష్ట్ర అధ్యక్షులు ఇమ్రాన్ పాషా, రాష్ట్ర గౌరవాధ్యక్షులు ఎస్.ఎండి. అబులైస్, జిల్లా ప్రధాన కార్యదర్శి మహమ్మద్ సలీంలు పాల్గొని ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, 2019 నుండి రాష్ట్రంలోని సచివాలయ వ్యవస్థలో కీలక బాధ్యతలు నిర్వహిస్తున్న 11,000 వెల్ఫేర్ & ఎడ్యుకేషన్ అసిస్టెంట్ల భవిష్యత్తు ప్రస్తుతం తీవ్ర అనిశ్చితిలో ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. వెల్ఫేర్ & ఎడ్యుకేషన్ అసిస్టెంట్లు గత ఆరు సంవత్సరాలుగా హాజరు పర్యవేక్షణ, మిడ్-డే మీల్స్ నాణ్యత తనిఖీ, మనబడి, టాయిలెట్ & శానిటేషన్ మానిటరింగ్, యూ డైస్ం & దీక్ష డేటా అప్‌లోడ్స్, తల్లిదండ్రు- ఉపాధ్యాయుల సమన్వయం వంటి కీలక కార్యక్రమాలను నిర్వహిస్తూ గురువులపై నాన్-అకాడెమిక్ పనిభారం తగ్గించడంలో ముఖ్య పాత్ర పోషిస్తున్నారని వారు తెలిపారు.

**ఆల్ మేవా ఏపీ డిమాండ్లు:**

1.వెల్ఫేర్ & ఎడ్యుకేషన్ అసిస్టెంట్ల ను స్కూల్ ఎడ్యుకేషన్ శాఖలో అడ్మినిస్ట్రేటివ్ ఫెసిలిటేటర్స్ గా సమీకరించాలి. 2.పదవీ పేరును "విలేజ్ వెల్ ఫేర్ అండ్ ఎడ్యుకేషన్ డెవలప్మెంట్ ఆఫీసర్" (వి డబ్ల్యూ & ఈ డీ ఓ) గా మార్చాలి. 3.హై స్కూల్ కంప్యూటర్ ఇన్‌స్ట్రక్టర్ పోస్టుల్లో వెల్ఫేర్ & ఎడ్యుకేషన్ అసిస్టెంట్ల కు ప్రాధాన్యం ఇవ్వాలి. 4.ప్రమోషన్ ఛానెల్స్‌ను వెంటనే ప్రకటించాలి. 5.స్పష్టమైన సేవా నియమాలు రూపొందించాలి. వీరి వెనుక 11,000 కుటుంబాలు ఉన్నందున, వారి భవిష్యత్తు రక్షించడం ప్రభుత్వం బాధ్యత అని నేతలు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ సభ్యులు నబిరసూల్, మోమిన్ సైఫుల్ల, మరియు నంద్యాల జిల్లా ప్రతినిధులు ఖాసిం, ఫరూక్ ,మహ్మద్ గౌస్, షేక్షావలీ, అలీ షేర్, కరీముల్లా, నౌమాన్ తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాలను తనిఖీ జిల్లా అదనపు కలెక్టర్

**భూపాలపల్లి డిసెంబర్ 02 పల్లె వెలుగు ప్రతినిధి:**

రెవెన్యూ అదనపు కలెక్టర్ అశోక్ కుమార్ మంగళవారం కాటారం మండలంలోని కొత్తపల్లి, చింతకాని, రేగులగూడెం గ్రామాల్లో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను అకస్మికంగా పరిశీలించారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియపై ఆయన కొనుగోలు కేంద్రాల నిర్వాహకులతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు.రైతులు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కొంటున్నారా అనే అంశంపై ప్రత్యేకంగా ఆరాతీశారు. తూకం విధానం, తేమ కొలిచే పరికరాల పనితీరు, ధాన్యం నిల్వ సదుపాయాలు, గన్నీ సంచుల లభ్యత వంటి అంశాలను సమీక్షించారు.అధికారులు ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా వ్యవహరించాలని, రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా కొనుగోలు ప్రక్రియను వేగవంతంగా నిర్వహించాలన్నారు. రైతులకు చెల్లింపులు సకాలంలో జరిగేలా చర్యలు తీసుకోవాలని ఆయన స్పష్టం చేశారు. కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు ప్రభుత్వం నిర్దేశించిన నిబంధనలను ఖచ్చితంగా పాటిస్తూ, ధాన్యం కొనుగోలు ప్రక్రియను సమర్థవంతంగా పూర్తి చేయాలని సూచించారు.ఈ



తనిఖీలో జిల్లా పౌర సరఫరాల అధికారి కిరణ్ కుమార్, తహసీల్దార్ నాగరాజు, వ్యవసాయ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మొంథా తుఫాన్ నష్టంపై కేంద్ర మంత్రులు అమిత్ షా, శివరాజ్ సింగ్ చౌహాన్ లతో మంత్రి నారా లోకేష్ భేటీ



**పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో**

ఆంధ్రప్రదేశ్ లో ఇటీవల మొంథా తుఫాన్ తీవ్ర నష్టం కలిగించిందని, కేంద్ర ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలనీ కేంద్ర మంత్రులు అమిత్ షా, శివరాజ్ సింగ్ చౌహాన్ లను మంగళవారం ఢిల్లీలో రాష్ట్ర ఐ టి, విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ కోరినట్లు నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి తెలిపారు. న్యూ ఢిల్లీలోనీ పార్లమెంట్ ఆవరణలో టీడీపీ పార్లమెంటరీ పార్టీ కార్యాలయంలో సహచర టీడీపీ పార్లమెంట్ సభ్యులతో కలిసి రాష్ట్ర విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ తో సమావేశం అనంతరం కేంద్ర మంత్రులతో భేటీ అవడం జరిగిందన్నారు.

# రక్త సేకరణలో రాష్ట్రంలోనే 'నంబర్ వన్'గా కర్నూలు జీజీహెచ్

**- ఏడాదిలో 11,531 యూనిట్ల రక్తం సేకరణ**

**- విజయవాడలో 'స్టేట్ ఫస్ట్' అవార్డును అందుకున్న వైద్య బృందం**

**- బ్లడ్ బ్యాంక్ సిబ్బందిని అభినందించిన సూపరింటెండెంట్ డా. వెంకటేశ్వర్లు**

**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో**



రక్త సేకరణలో కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాల (జీజీహెచ్) బ్లడ్ బ్యాంక్ రాష్ట్రంలోనే ప్రథమ స్థానంలో నిలిచి సత్తా చాటింది. అత్యధిక రక్త యూనిట్లను సేకరించినందుకు గాను కర్నూలు జీజీహెచ్‌కు 'స్టేట్ ఫస్ట్' అవార్డు లభించినట్లు ఆసుపత్రి అడిషనల్ డి.ఎం.ఈ, సూపరింటెండెంట్ డాక్టర్ కె.వెంకటేశ్వర్లు తెలిపారు. ఈ సందర్భంగా మంగళవారం ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. గత ఏడాది కాలంలో రికార్డు స్థాయిలో 11,531 బ్లడ్ యూనిట్లను సేకరించి, రోగులకు అత్యుత్తమ సేవలు అందించినందుకు ఈ గుర్తింపు లభించిందని హర్షం వ్యక్తం చేశారు. డిసెంబర్ 1వ తేదీన విజయవాడలోని తుమ్మలపల్లి కళాక్షేత్రంలో జరిగిన రాష్ట్ర స్థాయి ప్రత్యేక కార్యక్రమంలో బ్లడ్ బ్యాంక్ తరపున ఈ ప్రతిష్టాత్మక ప్రథమ బహుమతిని స్వీకరించినట్లు వెల్లడించారు.రక్త సేకరణలో మరియు సేవలలో రాజీపడకుండా పనిచేసి ఆసుపత్రికి మంచి పేరు తెచ్చిన బ్లడ్ బ్యాంక్ వైద్యాధికారులు, సిబ్బందిని సూపరింటెండెంట్ డాక్టర్ వెంకటేశ్వర్లు ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో బ్లడ్ బ్యాంక్ మెడికల్ ఆఫీసర్లు డాక్టర్ సుధీర్, డాక్టర్ రసూల్, డాక్టర్ కిరణ్ కుమార్, డాక్టర్ రంగస్వామి మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# రహదారి విస్తరణల్లో బాధితులకు పూర్తి న్యాయం

**-నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్**

**- ఆర్డీపి-2, ఎన్‌హెచ్-340 రహదారుల విస్తరణపై సమీక్ష**

**-పత్రాలు సమర్పించేవారికి త్వరితగతిన పరిహారం**



**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో**


నగరంలో కొనసాగుతున్న రహదారి విస్తరణ పనుల్లో భూమి, భవనాలు కోల్పోయే బాధితులందరికీ పూర్తి స్థాయి న్యాయం చేస్తామని కమిషనర్ తెలిపారు. నగరపాలక కార్యాలయంలో కిడ్స్ వరల్డ్ నుండి బుధవారపేట బ్రిడ్జి వరకు (ఆర్డీపి-2), చెక్‌పోస్ట్ నుండి ఎస్ఎస్ గార్డెన్స్ వరకు రహదారి విస్తరణ పురోగతిపై పట్టణ ప్రణాళిక అధికారులతో కమిషనర్ సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. రహదారుల విస్తరణ పనులను వేగవంతం చేయడానికి అవసరమైన ప్రక్రియలను త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. బాధితులకు ట్రాఫిక్ నియంత్రణకు రహదారుల విస్తరణ ఆవశ్యకతను వివరించి, యాజమాన్య పత్రాలను తీసుకోవాలని ఆదేశించారు. కిడ్స్ వరల్డ్ నుండి బుధవారపేట బ్రిడ్జి వరకు రహదారి విస్తరణలో ప్రభావితమవుతున్న 82 ఆస్తుల యజమానులతో మాట్లాడి, వారి సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కమిషనర్ ఆదేశించారు. ఎన్‌హెచ్-340సి రహదారి విస్తరణకు సంబంధించిన 201 ప్రభావిత ఆస్తుల యజమానులతో ఇరువైపులా సమగ్రంగా మాట్లాడి, వారి సందేహాలను నివృత్తి చేయాలని, ఏవైనా సమస్యలుంటే తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. నగరాభివృద్ధికి ప్రజల సహకారం కీలకం కాబట్టి, స్వచ్ఛంద సహకారం అందిస్తే అభివృద్ధి మరింత వేగవంతం అవుతుందని కమిషనర్ పేర్కొన్నారు. సమీక్షలో ఇంచార్జీ సిటి ప్లానర్ బి.వెంకటరమణ, పట్టణ ప్రణాళిక అధికారి అంజాద్ బాష, బిల్డింగ్ ఇంస్పెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

# పబ్బతి వేణు అహంకారం తగ్గించుకో కమ్యూనిస్టుల పైన విమర్శలు మాను కో

**అరచేతిని అడ్డుపెట్టి సూర్యకాంతిని ఆపలేరు**

**సిపిఐ పార్టీని విమర్శించి నీ అవినీతిని కప్పలేరు**

**పల్లె వెలుగు నంద్యాల రూరల్**



పట్టణంలో బిల్డర్ వేణు సిపిఐ పార్టీని విమర్శించి తన తప్పులను కప్పుకునే ఆరాటము మానుకుని ఆర్యవైశ్య కుటుంబాలకు న్యాయం చేయాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా కార్యదర్శి జి సోమన్న తెలిపారు. ప్రముఖ స్వాతంత్ర సమరయోధులు ఆర్యవైశ్య ప్రముఖులు తాళ్లపల్లి వీరయ్య కుటుంబానికి చెందిన ఆస్తిని ఫోర్జరీ సంతకాలతో ఆస్తి కాజేసి న్యాయ వ్యవస్థనే దిక్కరించి కోట్లు గడించేందుకు రాజకీయ వ్యవస్థను అడ్డుపెట్టుకొని న్యాయశాఖ మంత్రికి మచ్చ తెస్తూ పబ్బం గడుపుకునే పబ్బతి వేణు కమ్యూనిస్టులను విమర్శించిన మాత్రాన అరచేతిని అడ్డుపెట్టి సూర్యకాంతిని ఆపలేరు. నీ భూకబ్జాలు అవినీతిని బహిర్గతం చేసేందుకు సిపిఐ పార్టీ ముందుంటుందని చందాల కోసం నయా దందా అంటున్న నీకు తగిన గుణపాఠం చెప్పేందుకు సిద్ధంగా ఉంటుందని అన్నారు. పబ్బతి వేణు ఆర్యవైశ్యులు తాళ్లపల్లి వీరయ్య కుటుంబానికి చెందిన ఆస్తిని ఫోర్జరీ సంతకాలతో స్వాధీనం చేసుకున్నామని బహిరంగంగా వారి కుటుంబ సభ్యులే రోడ్డుకెక్కితే దానికి సమాధానం చెప్పలేక నీవు చేస్తున్న అవినీతి మోసాలకు నీవే ఆజ్యం పోసుకుంటున్నావ్ అన్నారు .ఇప్పటికైనా నీవు సిపిఐ పార్టీని విమర్శించడం మానుకోకపోతే నీకు తగిన గుణపాఠం చెప్పేందుకు సన్నద్ధమవుతామని హెచ్చరించారు.

## టీచర్ పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

పల్లె వెలుగు కర్నూలు బ్యూరో



కల్లూరు మండలంలోని పాఠశాలల్లో అకడమిక్ ఇన్‌స్ట్రక్టర్ల (విద్యా వాలంటీర్లు) నియామకానికి నోటిఫికేషన్ విడుదలైనట్లు ఎంఈఓ తెలిపారు. మొత్తం 11 ఖాళీలు ఉండగా, ఇందులో 8 స్కూల్ అసిస్టెంట్ పోస్టులు (ఇంగ్లీష్, ఫిజికల్ సైన్స్, బయోలాజికల్ సైన్స్, సోషల్), 3 ఎస్జీటీ పోస్టులు (తెలుగు, ఉర్దూ) ఉన్నాయి. స్కూల్ అసిస్టెంట్లకు రూ.12,500, ఎస్జీటీలకు రూ.10,000 వేతనం చెల్లిస్తారు. అర్హులైన అభ్యర్థులు సర్టిఫికెట్లతో కూడిన దరఖాస్తులను డిసెంబర్ 6వ తేదీ సాయంత్రం 4 గంటల లోపు షరీన్ నగర్‌లోని ఎంఈఓ కార్యాలయంలో అందజేయాలని కోరారు.

## శ్రీ దుర్గ భోగేశ్వరస్వామి ఆలయ హుండీ లెక్కింపు..



గడివేముల పల్లె వెలుగు దినపత్రిక నంద్యాల జిల్లా గడివేముల మండలం గడిగరేవుల గ్రామ సమీపంలో వెలిసిన శ్రీ దుర్గ భోగేశ్వర స్వామి దేవస్థానం నందు హుండీ లెక్కింపు కార్యక్రమం చేయడమైనది. 01.03. 2025 నుండి 02. 12. 2025 అనగా 9 నెలల కాలానికి 1,56,888/-రూపాయల ఆదాయం చేకూరినది ఈ కార్యక్రమంలో ఈఓ. బి .చంద్రశేఖర్ రెడ్డి, నంద్యాల డివిజన్ ఇన్స్పెక్టర్ పి. హరిచంద్ర రెడ్డి, ఆలయ చైర్మన్ కంది శ్రీనివాసులు, ధర్మకర్తలైన బి శంకర్ రెడ్డి ,ఎస్. అశోక్ ,యం. శైలజ, పి లక్ష్మీదేవి మరియు అర్చకులు ఎం శ్యామసుందర్ శర్మ ,కే. గిరిధర్, ఆలయ సిబ్బంది, గ్రామ పెద్దలు సేవా సంస్థ వాళ్ళు పాల్గొన్నారు.

## రాయలసీమ యూనివర్సిటీ కి అనుబంధంగా ఉండి అక్రమాలకు పాల్పడుతున్న బిఈడి కళాశాలల గుర్తింపు రద్దు చేయాలి

**రాయలసీమ యూనివర్సిటీ రిజిస్టర్ విజయ్ కుమార్ నాయుడు గారికి వినపత్రం అందజేసిన ఆర్ ఎస్ ఏ, డి ఎస్ వై ఏ.**



పల్లె వెలుగు కర్నూల్ బ్యూరో

కర్నూలు జిల్లా రాయలసీమ యూనివర్సిటీ నందు అవినీతి అక్రమాలకు పాల్పడుతున్న బీఈడీ కళాశాల రద్దు చేయాలని కోరుతూ రాయలసీమ యూనివర్సిటీ రిజిస్టర్ విజయ్ కుమార్ నాయుడు కి వినతిపత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా రాయలసీమ స్టూడెంట్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు బందెల ఓబులేసు డెమోక్రటిక్ విద్యార్థి యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు షేక్ రియాజ్ మాట్లాడుతూ రాయలసీమ యూనివర్సిటీకి అనుబంధంగా ఉన్న బీఈడీ కళాశాలలు కేవలం జిరాక్స్ పేపర్లు చూసి అనుమతులు అడగడం దీనికి యూనివర్సిటీ అధికారులు సైతం తూతూ మంత్రంగా వెరిఫికేషన్ చేసి నట్లు చేసి అనుమతులు ఇవ్వడం సరైనది కాదని, అలాగే ఉమ్మడి జిల్లాలోని కొన్ని కళాశాలలకు బిల్డింగులు లేకుండా కేవలం అప్లికేషన్ కు మాత్రమే బిల్డింగులు చూపి ఆ తర్వాత ఏదో ఒక కమర్షియల్ కాంప్లెక్స్ లో ఆఫీసు తీసుకుని అక్కడ అడ్మిషన్ ప్రక్రియ మొదలు పెట్టడం ఆ సంవత్సరం మొత్తం పూర్తి చేస్తున్నారని తెలిపారు . అదేవిధంగా కొన్ని కళాశాలలకు అర్హత గల ప్రిన్సిపాల్ మరియు సిబ్బంది లేదని విద్యార్థులకు తరగతులు కూడా నిర్వహించడం లేదని సరైన సిబ్బంది లేక కొంతమందితో సర్టిఫికెట్లు వారికి అదపాదడపా నామమాత్రంగా కొంత డబ్బు చెల్లించి వారి సర్టిఫికెట్లు వాడుకొని అనుమతులు పొంది లక్షల రూపాయలు సొమ్ము చేసుకుంటున్నారు. అదేవిధంగా బీఈడీ కళాశాలలకు సంబంధించి ఏద్రైతే ఎన్సీటీఈఆర్టీ నిబంధనలు ఉన్నాయో ఉన్నాయో ఆ నిబంధనలు ఏ ఒక్క కళాశాల కూడా పాటించడం లేదని అలాంటి కళాశాల పైన ఉన్న భూములను సైతం అమ్ముకొని పేపర్ల మాత్రమే చూపుతున్నారని అన్నారు . ఏ ఒక్క కళాశాల కూడా ఎఫ్ డి ఆర్ లు కూడా ఉండవని అదేవిధంగా బ్లాక్ టీచింగ్ సంబంధించి సంబంధిత పాఠశాలల హెచ్ఎం లతో కొంత డబ్బు ఎర చూపి బ్లాక్ టీచింగ్ చేయకపోయినా చేసినట్లు చూపి ప్రాక్టికల్స్ జరపకపోయినా జరిపినట్లు చూపి ఆ ప్రధానోపాధ్యాయులకు ఏదైనా సమస్య అవుతుందని తెలిపారు. యూనివర్సిటీ అధికారుల అండదండలు మాకు ఉన్నాయని మీకు ఏమీ కాకుండా మేము చూసుకుంటామని పాఠశాలల ఉపాధ్యాయులను సైతం ప్రలోభ పెడుతున్నారని అన్నారు . దీనిపై సమగ్ర విచారణ జరిపి ఎవరైతే దీనిలో యూనివర్సిటీ అధికారుల హస్తముందో వారిపై చర్యలు తీసుకుని అదే విధంగా నిబంధనలను పాటించని కళాశాలలకు ఆ అనుమతులు ఇవ్వద్దని, రాయలసీమ యూనివర్సిటీ రిజిస్టర్ విజయ్ కుమార్ నాయుడు ని కోరడం జరిగిందని , వీటికి ఆయన స్పందిస్తూ అలాంటి ఏ కళాశాలలో ఉన్న తీసుకురావాలని వారిపైన, ఇటువంటి కళాశాలలపై చర్యలు తీసుకోకపోతే భారీ ఎత్తున విద్యార్థులతో కలిసి రాయలసీమ యూనివర్సిటీ ని ముట్టడిస్తామని వారు తెలిపారు.

# 10 వ తరగతి విద్యార్థుల డ్రాప్ అవుట్ శాతం జీరో ఉండాలి





## 10 వ తరగతి పరీక్షల్లో 100 శాతం ఉత్తీర్ణత సాధించాలి జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి

పల్లె వెలుగు కర్నూలు బ్యూరో

జిల్లాలో 10 వ తరగతి విద్యార్థుల డ్రాప్ అవుట్ శాతం జీరో ఉండాలని అదే విధంగా 10 వ తరగతి పరీక్షల్లో 100 శాతం ఉత్తీర్ణత సాధించడమే లక్ష్యంగా ఉపాధ్యాయులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ డా.ఏ. సిరి ఉపాధ్యాయులను ఆదేశించారు. మంగళవారం చిప్పగిరి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను పరిశీలిస్తూ 10 వ తరగతి లో డ్రాప్ ఔట్ అయిన విద్యార్థులు ఎంత మంది ఉన్నారనే విషయాన్ని కలెక్టర్ హెడ్ మాస్టర్ ను ఆరా తీశారు?? 10 వ తరగతి లో డ్రాప్ ఔట్ అయిన విద్యార్థుల తల్లితండ్రులతో మాట్లాడి వారిని ఒప్పించి మరల డ్రాప్ ఔట్ అయిన విద్యార్థులను తిరిగి పాఠశాలకు పిలిపించి 10 వ తరగతి పబ్లిక్ పరీక్షలకు దరఖాస్తు చేయించే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ హెడ్ మాస్టర్ ను ఆదేశించారు... ఒకవేళ వారి తల్లితండ్రులు ఏమైనా పనుల మీద ఇతర ఊర్లకు వెళ్తే వారి పిల్లలను సీజనల్ వసతి గృహాల్లో చేర్పించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు.. ఎట్టి పరిస్థితుల్లోనూ 10 వ తరగతి విద్యార్థుల డ్రాప్ అవుట్ శాతం జీరో ఉండాలన్నారు. 10 వ తరగతి విద్యార్థులతో కలెక్టర్ నేరుగా మాట్లాడుతూ జీవితంలో ఒక లక్ష్యం పెట్టుకోవాలని టీవీ లు చూడటానికి, ఫోన్ లు వాడటానికి ఎక్కువ సమయం కేటాయించకుండా, ఈ దశలో చదువుకు ఎక్కువ సమయం కేటాయించి బాగా శ్రద్ధగా కష్టపడి చదువుకొని జీవితంలో స్థిరపడి అమ్మ, నాన్న లను బాగా చూసుకోవాలని తెలిపారు... ఉపాధ్యాయులు చెప్పే పాఠాలు బాగానే అర్థం అవుతున్నాయా?? సబ్జెక్ట్ పరంగా ఏమైనా సందేహాలు ఉంటే ఓపికతో వివరిస్తున్నారా ?? ఏమైనా సమస్యలు ఉన్నాయా అని కలెక్టర్ విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు.. బాల్య వివాహాలు చేసుకోవడం వల్ల ఎలాంటి సమస్యలు వస్తాయనే దానిమీద ఉపాధ్యాయులు అవగాహన కల్పిస్తున్నారా అని కలెక్టర్ విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు... బాల్య వివాహాలు చేసుకోవడం వల్ల వచ్చే సమస్య గురించి కలెక్టర్ విద్యార్థులకు అవగాహన కల్పించారు. 10 వ తరగతిలో 100 శాతం ఉత్తీర్ణత సాధించేందుకు గాను జిల్లాలో డిసెంబర్ 6 నుంచి 100 రోజుల యాక్షన్ ప్లాన్ ప్రారం భమవుతుందన్నారు.. ప్రతి సబ్జెక్ట్ టీచర్ ఉదయం సమయంలో వారు సాయంత్రం నిర్వహించే పరీక్షకి సంబంధించిన ప్రశ్నల గురించి విద్యార్థులతో రివిజన్ చేయించి సాయంత్రం పరీక్ష నిర్వహించాలన్నారు.. సంబంధిత వివరాలు జిల్లా కేంద్రం పోర్టల్‌లో తప్పనిసరిగా అప్లోడ్ చేయాలన్నారు.. ప్రాథమిక స్థాయి నుంచే ఎఫ్.ఎల్.ఎన్ (%ఖీశీబఅఎఖఅశీఖుశ్రీ ాఱ్‌వఖుఎ ఽ బీబవవఖుఎ%) పై పాఠశాలలు ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు... మధ్యాహ్న భోజన వంట నాణ్యతను కలెక్టర్ పరిశీలిస్తూ వంటగదిని పరిశుభ్రంగా ఉంచాలని, భోజన రుచిని మరింత మెరుగుపరచాలని కలెక్టర్ వంట సిబ్బందిని ఆదేశించారు. చిప్పగిరి జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదువును మానేసిన తేజకుమార్, రోహిణి విద్యార్థులతో కలెక్టర్ ఫోన్ కాల్ ద్వారా నేరుగా మాట్లాడారు...పాఠశాలకు రావడానికి ఏమి సమస్య ఉంది, చదువుకుంటూనే జీవితం మారుతుందని, భవిష్యత్తులో ఉన్నత స్థానాలకు చేరుకునే అవకాశాలు ఉంటాయని తిరిగి పాఠశాలకు రావాలని కోరారు. కాంపౌండ్ వాల్, త్రాగు నీరు, టాయిలెట్ సమస్యలు ఉన్నాయని కలెక్టర్ దృష్టికి తీసుకొని రాగా?? సంబంధిత సమస్యలు పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు.. పాఠశాలకు నీటి సమస్య లేకుండా వారం రోజుల్లో అదనంగా ట్యాప్ కనెక్షన్ ఏర్పాటు చేయాలని కలెక్టర్ ఎంపిడిఓ ను ఆదేశించారు. కార్యక్రమంలో మండల స్పెషల్ ఆఫీసర్ / మత్స్యశాఖ డిప్యూటీ డైరెక్టర్ రంగనాథ్ బాబు, జిల్లా విద్యాశాఖ అధికారి శామ్యూల్ పాల్ , ఎంఈఓ సావిత్రి, చిప్పగిరి ఇంచార్జి తహసీల్దార్ ఎజాజ్ అహ్మద్, ఎంపిడిఓ అల్లబకాష్, హెడ్ మాస్టర్ లతీఫ్, తదితరులు పాల్గొన్నారు .

## ముగిసిన క్రీడా పోటీలు



బండి ఆత్మకూరు నంది పత్రిక డిసెంబర్ 2: బండి ఆత్మకూరు మండలంలో రెండు రోజులపాటు నిర్వహించిన క్రీడా పోటీలు మంగళవారం ముగిశాయి. మండల స్థాయిలో నిర్వహించిన క్రీడా పోటీలలో గెలుపొందిన ఉపాధ్యాయులు డివిజన్ స్థాయిలో పోటీలలో పాల్గొంటారని మండల విద్యాశాఖ అధికారులు పేర్కొన్నారు. బండి ఆత్మకూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో త్రో బాల్ పోటీలను నిర్వహించారు. శనివారం పురుష ఉపాధ్యాయులకు క్రికెట్ పోటీలు నిర్వహించి 14 మందితో కూడిన ఉపాధ్యాయ క్రికెట్ జట్టును ఎంపిక చేసినట్లు తెలుస్తోంది. క్రీడలలో పాల్గొని గెలుపొందిన ఉపాధ్యాయులకు విద్యాశాఖ అధికారులు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎంలు నూర్జహాన్ రాజేశ్వర్ రెడ్డి కస్తూరిబా ప్రిన్సిపల్ దాక్షాయని, పీటీలు శివలింగం, నాగరాజు, కవిత,మమత, విజయకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## భూసార పరీక్షలపై విద్యార్థులకు అవగాహన

**పెద్ద హరివాణం గ్రామం జిల్లా పరిషత్ పాఠశాల భూసార పరీక్షల పై అవగాహన**

ఆదోని పల్లె వెలుగు డిసెంబర్ 2



మంగళవారం ఆదోని మండలంలోని పెద్ద హరివనం నందు ఉన్న జిల్లా పరిషత్ పాఠశాల నందు నేల ఆరోగ్యంపై అవగాహనా కార్యక్రమన్ని (ఎస్ ఎస్ హెచ్ పి) ఆత్మ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మిగనూరు భూసార పరీక్ష కేంద్రం ఏ. ఓ టి.లావణ్య మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచి భూసార పరీక్షలపై అవగాహన అవసరమని తెలియజేసారు. నేల ఆరోగ్యాంగా ఉండాలంటే రసాయనిక పురుగు మందుల వాడకాలను తగ్గించి, భూసార పరీక్షల ద్వారా భూమిలోని లోపాలను తెలుసుకొని తద్వారా భూమికి అవసరమైన పోషకాలను అందించి మంచి దిగుబడులను సాధించవచ్చని తెలియజేసారు. మట్టి పరీక్షల కొరకు మట్టిని ఏ విధంగా సేకరించాలి, ఎలా ల్యాబ్ కి పంపాలి అనే విషయాల్ని విద్యార్థులతో చేసి చూపించారు. ఈ కార్యక్రమంలో ఆత్మ ఏ.టి.యం రామాంజినీ, కే వి కె సిబ్బంది తేజ కుమార్ మరియు పాఠశాల హెచ్. ఎం రామచంద్రారెడ్డి, టీచర్లు చిరంజీవి, రవీందర్, వ్యవసాయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జార్జియా - భారత్ ద్వైపాక్షిక చర్చల్లో నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి



ఢిల్లీ డిసెంబర్ 02 (పల్లె వెలుగు ): భారత్ – జార్జియా దేశాల మధ్య న్యూ ఢిల్లీలో మంగళవారం లోక్ సభ స్పీకర్ ఓం ప్రకాష్ బిర్లా నాయకత్వంలో జార్జియా ప్రతినిధి బృందంతో ద్వైపాక్షిక చర్చలు జరిగాయి. జార్జియా ప్రతినిధుల బృందానికి భారత్ తరుపున నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి బృందం స్వాగతం పలికారు. జార్జియా షల్వా పాపువాష్విలి పార్లమెంటు ఛైర్మన్, ఆయన ప్రతినిధి బృందం భారతదేశానికి వచ్చారు. రెండు దేశాలకు సంబంధించిన ద్వైపాక్షిక చర్చలలో కూడా నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి పాల్గొన్నారు. చర్చల అనంతరం భారత విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్, జార్జియా ప్రతినిధులతో కలిసి లోక్ సభ స్పీకర్ ఓం ప్రకాష్ బిర్లా, భారత ప్రతినిధులు, ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరిలు కూడా భోజనానికి హాజరయ్యారు.

## మృతదేహం బంధువులకు అప్పగింత

బండి ఆత్మకూరు పల్లె వెలుగు డిసెంబర్ 2: బండి ఆత్మకూరు మండల పరిధిలో ఉన్న సంత జూటూరు పికప్ ఆనకట్ట వద్ద సోమవారం లభ్యమైన మృతదేహాన్ని వారి బంధువులకు మంగళవారం అప్పగించినట్లు ఎస్సై జగన్మోహన్ తెలిపారు. మృతుడు వెలుగోడు మండలం రేగడ గూడూరు ప్రాంతానికి చెందిన వడ్డే పెద్దరామయ్య (65) గా గుర్తించారు. ఈ విషయాన్ని వారి బంధువులు గుర్తించిన మేరకు నంద్యాల ప్రభుత్వ ఆసుపత్రిలో పోస్టుమార్టం చేసిన తర్వాత వారి బంధువులకు అప్పగించారు. మంగళవారం నాడు కూడా సంత జూటూరు పికప్ ఆనకట్ట వద్ద మరో మృతదేహం లభ్యమయింది. ఈ మృతదేహాన్ని కూడా నంద్యాల ప్రభుత్వాసుపత్రికి తరలించారు. మృతదేహం గుర్తుపట్టడానికి వీలు లేకుండా ఉందని వయసు 35 నుండి 40 సంవత్సరాలు వరకు ఉండవచ్చునని ఎస్ఐ జగన్మోహన్ పేర్కొన్నారు.

## రైతులకు యూరియా కొరత లేకుండా చూడండి

### మాజీ మండల అధ్యక్షుడు భూమా బ్రహ్మానందరెడ్డి



**దొర్నిపాడు డిసెంబర్ 2 పల్లె వెలుగు న్యూస్**
దొర్నిపాడుమండలంలో రైతులు సాగుచేసిన జొన్న ఇతర పంటలకు అవసరమైన యూరియాను రైతులకు కొరత లేకుండా వ్యవసాయ అధికారులు చూడాలని మాజీ మండల అధ్యక్షుడు భూమా బ్రహ్మానంద రెడ్డి అధికారులను కోరారు మంగళవారం మండలంలోని కొత్తపల్లి సచివాలయం నందు రైతులు సాగుచేసినపంటలకు అవసరమైన యూరియాను మండల వ్యవసాయ అధికారిని ప్రమీల తన సిబ్బంది సహకారంతో పంపి చేశారని ఆయన అన్నారు ,ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యవసాయ అధికారులు పంట నమోదు ప్రకారం ఏ పంటలకు యూరియా అవసరమున్నది గుర్తించి వాటికి అవసరమైన యూరియానుతెప్పించి రైతులకు అందించాలని ఆయన కోరారు, వరి,జొన్న పంటలకు మాత్రమే యూరియాఅవసరమన్నారు ఇప్పటివరకు అందించిన ది కాకుండా అదనంగా తెప్పించి ప్రతి రైతుకు అందేలా చూడాలని ఆయన కోరారు, అనంతరం వ్యవసాయ అధికారిని మాట్లాడుతూ ఇంతవరకు సుమారు 950 బస్తాలు పంపిణీ చేశామన్నారు, ఒక్క పాస్ పుస్తకానికి ఒక విడత అయిదు బస్తాలు, మరో విడత రెండు బస్తాలు చొప్పున పంపిణీ చేశామన్నారు, కొత్తపల్లి గ్రామంలో సుమారు 3000 ఎకరాల్లో జొన్న పంట రైతులు సాగు చేశారన్నారు అందరి రైతులకు అందించేందుకు మరో రెండు వేల బస్తాలు అవసరం ఉన్నందున ప్రభుత్వానికి నివేదిక లు పంపుతున్నామని ఆమె తెలిపారు, ఈ కార్యక్రమంలో వ్యవసాయ సిబ్బంది శేఖర్ రెడ్డి ప్రవీణ్ కుమార్ రెడ్డి ,సాయినాథ్ రెడ్డి ,మణికంఠ, గోవర్ధన్ మల్లికార్జున ,రైతులు పాల్గొన్నారు

## స్కూల్ బస్సు డ్రైవర్లకు సూచనలు ఇచ్చిన రవాణా శాఖ అధికారి సుబ్బయ్య నంద్యాల



**గడివేముల పల్లె వెలుగు దినపత్రిక నంద్యాల జిల్లా** గడివేముల మండలంలో నంద్యాల రవాణా శాఖ అధికారి జి.సుబ్బయ్య ఆధ్వర్యంలో బస్సు డ్రైవర్ మరియు క్లీనర్స్ కు తగిన సూచనలు ఇచ్చారు. అందులో ముఖ్యంగా రోడ్డు భద్రతా నియమాల గురించి తెలియజేయడం జరిగినది. రోడ్డు భద్రతా నియమాలను పాటించడం అందరి బాధ్యత. ఇందులో ట్రాఫిక్ సిగ్నల్స్ ను పాటించడం, వేగ పరిమితులను లోబడి డ్రైవింగ్ చేయడం, సీట్ బెల్ట్ ధరించడం,మద్యం సేవించి వాహనం నడపకపోవడం, ఓవర్ స్పీడ్ గా బస్సును నడపకపోవడం, డ్రైవింగ్ చేస్తున్నప్పుడు మొబైల్ ఫోన్ వాడకుండా ఉండడం, ఇతరులతో మాట్లాడకుండా డ్రైవింగ్ చేయాలని,కూడళ్ల వద్ద సిగ్నల్స్ తప్పనిసరిగా అనుసరించి నియంత్రిత వేగంతో వాహనాన్ని నడపాలని తెలిపారు. వాహనానికి సంబంధించిన ఇన్సూరెన్స్, పొల్యూషన్, డ్రైవింగ్ లైసెన్స్ సర్టిఫికెట్స్ తప్పనిసరిగా కలిగి ఉండాలని సూచించారు. ప్రమాద ప్రాంతములు, మూలమలుపు ప్రాంతంలో నిబంధనలు పాటించాలని తెలిపారు. ఎలాంటి ప్రమాదాలు జరగకుండా డ్రైవర్లు వాహనాలను జాగ్రత్తగా నడపాలి.. విద్యార్థులు ఎక్కేటప్పుడు, దిగేటప్పుడు చాలా జాగ్రత్తగా చూసుకోవాల్సిన బాధ్యత డ్రైవర్లు, క్లీనర్లదే అని సూచించారు.ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ నంద్యాల శ్రీ జి సుబ్బయ్య ,శ్రీ రాజరాజేశ్వరి పాఠశాల కరస్పాండెంట్ శ్రరామేశ్వరరావు రాఘవేంద్రరావు మరియు డ్రైవర్లు,క్లీనర్లు అందరూ పాల్గొన్నారు.

# గర్భవతులను గుర్తించడంలో నిర్లక్ష్యం ఉండకూడదు





## ప్రసూతి మరణాలు, శిశు మరణాలు తగ్గించడానికి గర్భిణుల ముందస్తు గుర్తింపు కీలకం జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి

**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో**
ప్రసూతి మరణాలు, శిశు మరణాలు తగ్గించడానికి గర్భిణుల ముందస్తు గుర్తింపు కీలకమని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి పేర్కొన్నారు.మంగళవారం చిప్పగిరి మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేసి వార్డు లను, మందుల గడువు తేదీని పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ ముందుగా ఓపీ రిజిస్టర్ ను పరిశీలిస్తూ ఎటువంటి కేసుల మీద ఇక్కడ ఎక్కువగా ప్రజలు వస్తుంటారనే విషయాన్ని కలెక్టర్ మెడికల్ ఆఫీసర్ ను అడిగి తెలుసుకున్నారు... ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు ప్రజలు నమ్మకంగా వచ్చే ప్రదేశాలని రోగుల పట్ల సిబ్బంది మరింత శ్రద్ధ చూపి వైద్య సేవలు అందించాలన్నారు.. వైద్య సిబ్బంది అందరూ సమయానికి విధుల్లో ఉండాలని, విధుల పట్ల నిర్లక్ష్యం ఉండకూడదన్నారు..ప్రెగ్నెంట్ రిజిస్టర్ ను పరిశీలిస్తూ ఇక్కడ ఎన్ని డెలివరీలు అయ్యాయి అని అడిగి తెలుసుకున్నారు... హై రిస్క్ ప్రెగ్నెన్సీ కేసులు ఎక్కువగా ఎలాంటి కేసులు నమోదు అవుతాయనే విషయాన్ని కలెక్టర్ మెడికల్ ఆఫీసర్ ని అడిగి తెలుసుకున్నారు.. ఆరోగ్య కేంద్రంలోని ప్రతి విభాగాన్ని కలెక్టర్ సందర్శిస్తూ రోగులకు అందిస్తున్న సేవలపై సిబ్బందితో వివరాలు తెలుసుకున్నారు... ఫార్మసీ ను పరిశీలిస్తూ త్వరలో గడువు ముగియనున్న మందులు ఏవి ఉన్నాయని కలెక్టర్ వెరిఫై చేశారు.. మందుల కొరత చోటు చేసుకోకుండా ముందుగానే స్టాక్‌ను అంచనా వేసి అవసరమైన ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ వైద్య సిబ్బందిని ఆదేశించారు.. ప్రసూతి వార్డులో డెలివరీ అయిన అఖిల అనే బాలింతతో కలెక్టర్ మాట్లాడుతూ డెలివరీ ఎప్పుడు అయ్యారు? వైద్యులు సర్వీస్ బాగా ఇచ్చారా? ఏమైనా సమస్యలు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. అనంతరం కలెక్టర్ ఆశా వర్కర్లతో మాట్లాడుతూ గర్భవతులను 3 నెలల తర్వాత రిజిస్టర్ లో నమోదు చేయకుండా, ముందుగానే గుర్తించి వెంటనే నమోదు చేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు.. అదే విధంగా వారి ఆరోగ్య పరిస్థితిని క్రమం తప్పకుండా పర్యవేక్షించాలన్నారు. అధిక ప్రమాద గర్భిణులను (High Risk Pregnancies) ప్రత్యేకంగా గుర్తించి వైద్య అధికారుల పర్యవేక్షణలో ఉంచాలని కలెక్టర్ పేర్కొన్నారు. కార్యక్రమంలో డి ఎం హెచ్ ఓ డా.భాస్కర్ రాజు, మెడికల్ ఆఫీసర్ అఫ్రోజ్ జహాన్, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు..

## కొలిమిగుండ్లలో ఆశా కార్యకర్తల సమస్యలు తెలుసుకున్న ఏఐటీయూసీ మండల అధ్యక్షుడు మహేష్ డిసెంబర్ 11 మండల మహాసభను విజయవంతం చేయాలని పిలుపు



**కొలిమిగుండ్ల, (పపల్లె వెలుగు న్యూస్ రిపోర్టర్) మహేష్ :** కొలిమిగుండ్ల మండల పరిధిలో పనిచేస్తున్న ఆశా కార్యకర్తలను ఏఐటీయూసీ మండల అధ్యక్షుడు మహేష్ మంగళవారం ఆశ డే సందర్భంగా ప్రత్యేకంగా కలిసి వారి సమస్యలు, జీత భత్యాలు, ఫీల్డ్‌లో ఎదుర్కొంటున్న ఇబ్బందులు, మరియు ప్రభుత్వ విధానాల అమలులో ఉన్న లోపాలను వివరంగా తెలుసుకున్నారు. ఆశ కార్యకర్తలు అనేక కీలక సేవలు అందిస్తున్నప్పటికీ తమకు ఎదురవుతున్న అన్యాయాలు, పెండింగ్ భత్యాలు, పని భారం పెరుగుదల వంటి అంశాలను ఆయన దృష్టికి తీసుకొచ్చారు. ఈ సందర్భంగా మహేష్ మాట్లాడుతూ, ఆశా కార్యకర్తలు గ్రామీణ ఆరోగ్య రంగానికి వెన్నెముక. వారు ఎదుర్కొంటున్న ప్రతి సమస్యను ఏఐటీయూసీ బలంగా తీసుకొని ప్రభుత్వ స్థాయిలో వినిపిస్తాం. వారి హక్కులు సాధించేవరకు పోరాటం కొనసాగుతుంది అని స్పష్టం చేశారు. అదే సమయంలో, డిసెంబర్ 11న కొలిమిగుండ్ల మండలంలో జరగనున్న ఏఐటీయూసీ మండల మహాసభను జయప్రదం చేయాలని అన్ని రంగాలకు చెందిన కార్మికులు, ఆశా కార్యకర్తలకు, గని కార్మికులకు ఆయన పిలుపునిచ్చారు. ఈ మహాసభలో ఆశా కార్యకర్తల సమస్యలపై ప్రత్యేక తీర్మానాలు ఆమోదించే అవకాశం ఉందని, అందరూ తప్పనిసరిగా హాజరుకావాలని అన్నారు. సమావేశంలో పెద్ద సంఖ్యలో ఆశా కార్యకర్తలు పాల్గొని తమ అభిప్రాయాలను తెలిపారు.

## మా వైయస్సార్ ప్రభుత్వం వచ్చిన వెంటనే ఆదోని జిల్లా చేస్తా

### వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పార్లమెంటు సభ్యురాలు బుట్టా రేణుక



**ఎమ్మిగనూరు పల్లె వెలుగు డిసెంబర్ 2**
రాయలసీమ పశ్చిమ ప్రాంత అభివృద్ధిని దృష్టిలో ఉంచుకుని ఆదోని జిల్లాగా ఏర్పాటు చేయాలన్న ప్రజల డిమాండ్‌కు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పూర్తి మద్దతు తెలిపింది. ఆదోని జిల్లా సాధన జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో ఆదోనిలో ఏర్పాటు చేసిన శిబిరానికి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కర్నూల్ పార్లమెంట్ సమన్వయకర్త, మాజీ పార్లమెంట్ సభ్యురాలు బుట్టా రేణుక భారీ జనసందోహంతో హాజరై సంఘీభావం వ్యక్తం చేశారు.ఎమ్మిగనూరు నుండి పార్టీ శ్రేణులు భారీ సంఖ్యలో నేతల ఆధ్వర్యంలో ఆదోనికి చేరుకున్నారు. ఎమ్మిగనూరులోని డా. వైయస్సార్ విగ్రహానికి పూలదండలు సమర్పించిన అనంతరం, శ్రేణులు వాహనాల వరదలా ఆదోనికి బయలుదేరారు. బుట్టా రేణుక బుట్టా ప్రతుల్ నేతృత్వం వహించిన ఈ ర్యాలీ ఆదోని పట్టణంలో బహుళ క్యాడర్ పాల్గొనటంతో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.మాట్లాడుతూ బుట్టా రేణుక రాయలసీమ పశ్చిమ ప్రాంతంలో అభివృద్ధి అవకాశాలు ఇంకా అనేకం ఉన్నప్పటికీ, పరిపాలనా విభజన లోపంతో ఈ ప్రాంతాలు ఇప్పటికీ వెనుకబడిపోయాయని పేర్కొన్నారు. ఆదోని, మంత్రాలయం, ఆలూరు, ఎమ్మిగనూరు వంటి మండలాలు విస్తారమైన జనాభా కలిగి ఉన్నప్పటికీ, కర్నూలుకు దూరం కారణంగా ప్రజలకు ప్రభుత్వ సేవలు సకాలంలో అందడం లేదని ఆమె ఆందోళన వ్యక్తం చేశారు. ఈ ప్రాంతాలు రాష్ట్రంలో అక్షరాస్యతలో అత్యంత వెనుకబడిన మండలాలకు చెందుతాయని, కోసిగి,హొళగుందా, ఆలూరు, ఆదోని,ఎమ్మిగనూరు వంటి ప్రాంతాల్లో చదువు, ఆరోగ్యం,ఉపాధి, వ్యవసాయం, సదుపాయాలు అభివృద్ధి చెందాలంటే పరిపాలనా పునర్వ్యవస్థీకరణ తప్పనిసరి అని నాయకులు అభిప్రాయపడ్డారు. ఆర్డీఎస్, గుండ్రేవుల, పులికనుమా వంటి ప్రాజెక్టులు సక్రమంగా అమలు చేస్తే సాగునీరు, త్రాగునీరు సమస్యలు గణనీయంగా తగ్గుతాయని వారు పేర్కొన్నారు. రాయలసీమ పశ్చిమ ప్రాంతంలో కరువు, వలసలు, నిరుద్యోగం వంటి సమస్యలు తీవ్ర స్థాయిలో కొనసాగుతున్న నేపథ్యంలో, ప్రాంతీయ ప్రజలకు సమీపంలోనే పరిపాలన అందే విధంగా ఆదోని జిల్లాగా ప్రకటించడం అత్యవసరమని నాయకులు భావించారు. పరిశ్రమల ఏర్పాటు ద్వారా యువతకు ఉపాధి అవకాశాలు సృష్టించాలంటే జిల్లా స్థాయి పరిపాలన అవసరం ఉన్నదని వారు వివరించారు. ప్రజల దీర్ఘకాలిక కోరికను, ప్రాంత అభివృద్ధి అవసరాన్ని, వాస్తవ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని ఆదోని జిల్లాగా ఏర్పాటు చేయాలని ప్రభుత్వం తక్షణమే నిర్ణయం తీసుకోవాలని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతలు డిమాండ్ చేశారు. ప్రాంతీయ ప్రజల ఆకాంక్షలు నెరవేరేలా ప్రభుత్వం స్పందించాల్సిన సమయం వచ్చిందని వారు స్పష్టం చేశారు.

# రైతు భరోసా కార్యక్రమంలో ఎమ్మెల్యే బీవీ

**ఎమ్మిగనూరు పల్లె వెలుగు డిసెంబర్ 2**





ఎమ్మిగనూరు మండలం పెసలదిన్నె గ్రామాన్ని ఎమ్మెల్యే డాక్టర్ బీవీ. జయ నాగేశ్వర్ రెడ్డి రైతన్న కోసం సందర్శించారు. ఈ పర్యటన సందర్భంగా కొత్తగా మంజూరైన వితంతు పింఛను లబ్ధిదారులకు అందజేశారు. రైతన్న కోసం రైతు భరోసా కార్యక్రమంలో పాల్గొని రైతులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారుగ్రామంలో నిర్మించిన కొత్త రోడ్డును ప్రారంభించి, మిని గోకుళం షెడ్ నిర్మాణానికి శుభారంభ పూజలు నిర్వహించారు.గ్రామంలోని రోడ్లు, చెరువులు, పొలం రాస్తా, డ్రైనేజీలు, తాగునీటి సరఫరా వంటి ప్రజాప్రయోజన సమస్యలను ప్రత్యక్షంగా పరిశీలించి సంబంధిత అధికారులకు వెంటనే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.గామ ప్రజలకు తల్లికి వందనం, మెగా డీఎస్సీ మహిళలకు ఉచిత బస్ ప్రయాణం, రైతు భరోసా మరియు ఇతర ప్రభుత్వ పథకాల గురించి అవగాహన కల్పించారు.గ్రామ అభివృద్ధి మరియు ప్రజల సంక్షేమం కోసం ప్రభుత్వం కట్టుబడి ఉందని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి గాయాలు..



మహానంది, పల్లె వెలుగు

మహానంది మండలం గాజులపల్లి గ్రామ పరిధిలోని నంద్యాల గిద్దలూరు జాతీయ రహదారి బోయలకుంట్ల మెట్ట ఆర్చి వద్ద ద్విచక్ర వాహనాన్ని లారీ కొనడంతో వ్యక్తికి గాయాలయ్యాయి. మంగళవారం గాజులపల్లె కు చెందిన వెంకటసుబ్బయ్య నంద్యాల కు వెళ్తుండగా గిద్దలూరు నుంచి వస్తున్న లారీ ఢీకొనడంతో గాయాలయ్యాయి. గాయపడిన వ్యక్తిని స్థానికులు గాజులపల్లె ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనపై మహానంది పోలీసులు విచారణ చేపట్టారు.

## ప్రమాదవశాత్తు 30 క్వింటాల పత్తి దగ్ధం



హెూళగుంద పల్లె వెలుగు డిసెంబర్ 02

ప్రమాదవశాత్తు 30 క్వింటాళ్ల పత్తి దగ్ధమైంది. మండలంలోని లింగంపల్లి గ్రామంలో మంగళవారం మధ్యాహ్నం సమయంలో ఈ ఘటన చోటు చేసుకుంది. గ్రామానికి చెందిన మాల సిద్ధప్ప తన పొలంలో పండించిన పంటను ఓ గదిలో ఉంచాడు. గురువారం సీసీఐ ద్వారా పత్తిని అమ్మకాలు చేయాలని,తేమశాతం ఉంటే మంచి రేటు వెళ్లదని తేమశాతం తగ్గించడానికి ఇంటి ముందు తాను పండించిన పత్తిని ఆరబెట్టాడు. ఆరబెట్టిన ప్రతి ప్రమాదవశాత్తు నిప్పు అంటుకుని మొత్తం కాలిపోయిందని గ్రామస్తు తెలిపారు. ఆరుగాలం పండించిన పంట కాలిపోవడంతో బాధితుడు లబోది ఇవ్వమంటున్నాడు. బాధితున్ని ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్తులు కోరారు.

## ఐఏఎస్ అధికారి కుమార్తె ఆత్మహత్యపై సమగ్ర విచారణ జరిపించాలి

### సిపిఐ

### మాధురి మృతి పట్ల వాస్తవాలను వెలికి తీసి అందుకు బాధ్యులైన వారిపై చట్టపరమైన చర్యలు చేపట్టాలి



పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో

నంద్యాల జిల్లా బేతంచెర్ల మండలం బుగ్గాని పల్లి తండా కు చెందిన చిన్న రాముడు. ఐఏఎస్ కుమార్తె మాధురి సాహితీ బాయ్ మృతిపై ఉన్నత అధికారులు సమగ్ర విచారణ జరిపించి అందుకు బాధ్యులైన వారిపై చట్టపరమైన చర్యలు చేపట్టాలని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎన్ రంగనాయుడు డిమాండ్ చేశారు. రాష్ట్ర ఎస్సీ కమిషన్ కార్యదర్శి ఐఏఎస్ హెూదాలో ఉన్న చిన్న రాముడు వారి కుమార్తె మాధురి బుగ్గానిపల్లెకు చెందిన రాజేష్ నాయుడు అనే వ్యక్తిని ప్రేమించి ఈ ఏడాది మార్చి 7 వ తేదీన మహానంది ఆలయంలో కులాంతరవాహం చేసుకోవడం జరిగిందని అన్నారు .మాధురి తల్లిదండ్రులు అప్పటి ఎస్పీకి ఫిర్యాదు చేయగా యువతి తల్లిదండ్రుల ఆమోదంతో బేతంచెర్ల సబ్ రిజిస్టర్ కార్యాలయంలో రిజిస్టర్ కూడా చేయించడం జరిగింది అని వారిద్దరూ అన్యోన్యంగా ఉన్న సమయంలో మాధురి తన భర్తకు ఉద్యోగం లేదని ఉద్యోగం వచ్చిన తర్వాత సంసారానికి వస్తానని పోలీసుల సమక్షంలో రాతపూర్వకంగా ఇవ్వడంతో పోలీసులు మాధురిని తన భర్త పోలీసులు మాధురిని తన తల్లి తండ్రులకు అప్ప చెప్పడం జరిగిందని తెలిపారు . తాడేపల్లి లోని తన తల్లిదండ్రుల వద్ద ఉన్న మాధురి ఆత్మహత్య చేసుకొని మృతి చెందిన సంఘటన బాధాకరమని వాస్తవాలను వెలికి తీయకపోతే రెండు కులాల మధ్యన అంతరాలు పెరిగే అవకాశం ఉంటుందని అన్నారు. కావున పోలీసు అంతరాలు పెరిగే అవకాశం ఉంటుందని అన్నారు. కావున ఉన్నతాధికార్యాలు ఈ సంఘటనపై సమగ్ర దర్యాప్తు జరిపించి అందుకు బాధ్యులైన వారిపై చట్ట పరమైన చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.

# కేజీబీవీ పాఠశాల అభివృద్దే లక్ష్యం

### విద్యాకమిటీ చైర్మన్ భీమన్న దాతల సహకారంతో వాలీబాల్ గ్రౌండ్ ఏర్పాటు

నందవరం పల్లె వెలుగు డిసెంబర్ 2



కేజీబీవీ పాఠశాల అభివృద్దే లక్ష్యమని విద్యాకమిటీ చైర్మన్ భీమన్న తెలిపారు.పాఠశాలలో నూతన వాలీబాల్ గ్రౌండ్ ప్రారంభోత్సవం మంగళవారం పిఈటి శిరోమణి ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది. ముఖ్య అతిథులుగా మండల వైద్యాధికారిని శ్రీలేఖ,వ్యవసాయ అధికారిని సరిత,జనసేన మండల అధ్యక్షులు పెద్ద ఎల్లప్ప,తుగ్గలి ఈరన్న గౌడ్,హెడ్ కానిస్టేబుల్ రవి,వైస్ చైర్మన్ సునీత పాల్గొన్నరు.వారిని పిఈటి,చైర్మన్ ఘనంగా సన్మానించి ఆహ్వానం పలికారు.ముఖ్య అతిథులు రిబ్బన్ కట్ చేసి గ్రౌండ్ ప్రారంభించారు.ఈ సందర్భంగా వైద్యాధికారిణి శ్రీలేఖ,సరిత మాట్లాడారు.విద్యతోపాటు ఆటలు కూడా ముఖ్యమని విద్యార్థులకు సూచించారు.మానసిక సమస్యలు తలెత్తకుండా ఉండాలంటే ప్రశాంతమైన వాతావరణంలో క్రీడలు ఆడాలని తెలిపారు. జనసేన మండల అధ్యక్షుడు ఎల్లప్ప,రవి మాట్లాడారు. విద్యార్థులు క్రీడారంగంలో అభివృద్ధి చెందాలని కోరారు.క్రీడల ద్వారా మానసిక ఉల్లాసము,ఉద్యోగ అవకా శాలు లభిస్తాయని తెలిపారు. ఎల్లప్పను విద్యార్థులు,ఉపాధ్యాయులు కబడ్డీ గ్రౌండ్ కు సహకరించాలని కోరగా ఆయన స్పందించి కబడ్డీ గ్రౌండ్ నిర్మాణానికి ఆర్థిక సహాయాన్ని అందిస్తాననన్నారు.ఈరన్న గౌడ్ మాట్లాడారు.స్కూల్ అభివృద్ధికి మరింత సహాయాన్ని అందిస్తామని తెలిపారు.రాబోయే పదవ తరగతిలో స్కూల్లో ప్రథమ స్థానాన్ని సాధించిన విద్యార్థినికి బహుమతి నందిస్తానన్నారు. పీఈటి శిరోమణి మాట్లాడారు. పాఠశాలలో విధులు నిర్వహించినప్పటినుండి గ్రౌండ్ సదుపాయం లేక ఇబ్బందులు ఎదుర్కొన్నాము.చైర్మన్ స్పందించి వాలీబాల్ కోటు నిర్మించడం ఆనందదాయకమని తెలిపారు.ఈ సందర్భంగా భీమన్న మాట్లాడారు. చైర్మన్ గా ఎన్నికైనప్పుడు నుండి స్కూల్ అభివృద్ధికి కృషి చేస్తున్నట్లు తెలిపారు.చైర్మన్ గా ఎన్నిక కావడం అదృష్టంగా భావించాను,పేద విద్యార్థులకు సహాయం చేయ దానికి దేవుడు ఇచ్చిన గొప్ప అవకాశంగా భావించా నన్నారు.మౌలిక సదుపాయాలను కల్పించడమే లక్ష్యంగా పనిచేస్తున్నారు.మా పాఠశాలలో విద్యార్థులు రాష్ట్రీయ స్థాయికి ఎన్నికైన వాళ్ళు ఉన్నారు.క్రీడా స్ఫూర్తి ఉన్న మైదానం అనుకూలంగా లేకపోవడం వలన వారి క్రీడాభివృద్ధికి సహాయం చేయాలన్న సంకల్పంతో దాతలను సహకారం అడగడం జరిగింది.అడిగిన వెంటనే చాలామంది వ్యక్తులు ఆర్థిక సహాయాన్ని అందించి మానవత్వాన్ని చాటుకున్నారు.జనసేన మండల అధ్యక్షులు 18 వేలు,సాఫ్టవర్ ఇంజనీర్ నల్లంగి నాగరాజ్ 10 వేలు, టిడిపి నాయకులు బోయ వీరేష్ 4వేలు,ఎల్ఐసి తుగ్గలి ఈరన్న గౌడ్ 3వేలు,కోట వీధికి చెందిన కానిస్టేబుల్ లక్ష్మణ 2 వేలు,కానిస్టేబుల్ బి.రవి వెయ్యి రూపాయలు,విద్యా కమిటీ వైస్ చైర్మన్ సునీత 2వేలు,విజయ్ 500 ఇచ్చారన్నారు.తన వంతు సహాయంగా 8 వేలు ఇచ్చినట్లు భీమన్న తెలిపారు.విద్యార్థుల క్రీడాభివృద్ధికి సహాయాన్ని అందించిన దాతలకు,గ్రౌండ్ అభివృద్ధికి తనతో పాటుగా కృషిచేసిన విశాలాంధ్ర విలేకర్ గోవింద్ కు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది,చంద్ర.అంజి, ఇర్ఫాన్,ఆదిల్, పవన్,పూలచింత శంకర్,రామ లింగడు, బంగారి,నరసింహులు పాల్గొన్నారు.

# రాజకీయ దుమారం

### కారు కూతలు కూస్తే సహించేది లేదు..

### వాస్తవాలు తెలుసుకొని మాట్లాడండి.

### ఎమ్మెల్యేని విమర్శించే స్థాయి నీది కాదు

### స్థానిక ఎన్నికల్లో అఖండ విజయం సాధిస్తాం



హెూళగుంద పల్లె వెలుగు డిసెంబర్ 02

కారు కూతలు కూస్తే సహించేది లేదు. వాస్తవాలు తెలుసుకుని మాట్లాడితే బాగుంటుంది, మా ఎమ్మెల్యేని విమర్శించే స్థాయి నీది కాదు అంటూ మండలంలో రాజకీయ దుమారం లేస్తుంది. విష్ణువర్ధన్ రెడ్డి ఒకప్పుడు నువ్వు కూడా గుమ్మనూరు జయరాం దగ్గర వైసీపీలో ఉన్నావు మళ్లీ వీరభద్ర గౌడ్ వెంట వెళ్లావు తర్వాత సుజాతమ్మ వెనకాల వెళ్లావు మరి అక్కడ సరిపోలేదని వీరభద్ర గౌడ్ దగ్గరికి వెళ్ళావ్. గౌడ్ దగ్గర నీకు ఎలాంటి గుర్తింపు లేనందువల్ల మళ్లీ ఇప్పుడు వైకుంఠం జ్యోతమ్మ వెనకాల తిరుగుతున్నావు పూటకో వర్గాన్ని మారుస్తూ మా ఎమ్మెల్యేని విమర్శించేంత స్థాయి నీకు లేదని త్వరలో ప్రజలే నీకు గుణపాఠం చెప్తారని అన్నారు. విష్ణువర్ధన్ రెడ్డి నువ్వు రూ.500/- వసూలు చేసిన సంగతి అందరికీ తెలిసిందే ఆధారాలతో సహా మా ఎమ్మెల్యే ఇసుక రీచ్ లోకి వెళ్ళాడే తప్ప నీలాగా వాస్తవాలు తెలుసుకోకుండా ఒకరిని విమర్శించం. నిన్నటి రోజున మాట్లాడిన గడ్డం దర్గన్న నీ మాటలు ఒక్కసారి గుర్తించుకో నువ్వు చెప్పిన వ్యక్తి దోచుకున్న వ్యక్తి బిచ్చగాళ్ళను సైతం వదలని వ్యక్తి అనాథ శవం పై రాజకీయం చేసిన వ్యక్తి కర్ణాటక లిక్కర్ ను తరలించిన వ్యక్తి నీ పక్కనే ఉన్నాడన్న సంగతి మర్చిపోయావా ఇలా ఎలా మాట్లాడగలుగుతున్నారని వైసీపీ మండల కన్వీనర్ షఫీ ఉల్లా ఆవేదన వ్యక్తం చేశారు.వైకుంఠం శివప్రసాద్ 2014 ఎన్నికల్లో వైసిపి పార్టీకి ప్రచారం చేసిన సంగతి మర్చిపోయావా మీలాగా పార్టీలు మారే రకం మేము కాదు మేము 2009 నుండి వైసీపీ కోసమే పని చేస్తున్నామన్న సంగతి మండలంలో ఉన్న ప్రతి రాజకీయ నాయకుడికి తెలుసు. మీ పై ప్రజలలో ఆదరణ ఎంతవరకు ఉందో 30 సంవత్సరాలుగా ఆలూరు నియోజకవర్గం లో మీ పార్టీ ఒక్కసారి కూడా గెలవలేనంత ప్రజా ఆదరణ ఉంది. అంత ప్రజల ఆదరణతో ఒక్కసారి కూడా ఎమ్మెల్యేని గెలుచుకోలేకపోయారు మీరు మా ఎమ్మెల్యే గురించి మాట్లాడతారా అంటూ ఇలా ఇతరులను రెచ్చగొట్టే విధంగా మాట్లాడితే సహించేది లేదన్నారు. అనంతరం వైసిపి కర్నూలు జిల్లా ఉపాధ్యక్షుడు ఎస్కే గిరి మాట్లాడుతూ రాబోయే స్థానిక ఎన్నికల్లో వైసిపి పార్టీ తరపున జడ్పిటిసి ,ఎంపిటిసి ,సర్పంచుల అభ్యర్థులు ఎన్నికల్లో అఖండ మెజారిటీతో గెలుస్తామని అదే మీకు ప్రజలు చెప్పే గుణపాఠం అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి మల్లికార్జున ఎంపీటీసీ శివన్న, వైకాపా రాష్ట్ర మైనార్టీ కార్యదర్శి ఇమ్రాన్, సిందువాలం వెంకటేష్, రామకృష్ణ, సుదర్శన్ రెడ్డి ,శ్రీనివాస్ రెడ్డి ,రాఘవేంద్ర రెడ్డి, బలరాం రెడ్డి ,నందీష్ ,బోయమరిస్వామి,లక్ష్మన్న, అంబరేష్, మల్లికార్జున, శశి, సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

## జార్జియా - భారత్ ద్వైపాక్షిక చర్చల్లో నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి



పల్లె వెలుగు న్యూఢిల్లీ

భారత్ - జార్జియా దేశాల మధ్య న్యూ ఢిల్లీలో మంగళవారం లోక్ సభ స్పీకర్ ఓం ప్రకాష్ బిర్లా నాయకత్వంలో జార్జియా ప్రతినిధి బృందంతో ద్వైపాక్షిక చర్చలు జరిగాయి. జార్జియా ప్రతినిధుల బృందానికి భారత్ తరుపున నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి బృందం స్వాగతం పలికారు. జార్జియా షల్వా పాపువాష్విలి పార్లమెంటు ఛైర్మన్, ఆయన ప్రతినిధి బృందం భారతదేశానికి వచ్చారు. రెండు దేశాలకు సంబంధించిన ద్వైపాక్షిక చర్చలలో కూడా నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి పాల్గొన్నారు. చర్చల అనంతరం భారత విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్, జార్జియా ప్రతినిధులతో కలిసి లోక్ సభ స్పీకర్ ఓం ప్రకాష్ బిర్లా, భారత ప్రతినిధులు, ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరిలు కూడా భోజనానికి హాజరయ్యారు. ఈ ద్వైపాక్షిక చర్చలు భారత్, జార్జియా దేశాల సంబంధం భలోపేతం, ఉమ్మడి ప్రజాస్వామ్యం, విలువలు, సమీప భవిష్యత్ లో భారత్ - జార్జియా దేశాల పార్లమెంటరీ స్నేహ సమూహాన్ని ఏర్పాటుకు, విస్తరిస్తున్న పార్లమెంటరీ భలోపేతకు ఈ ద్వైపాక్షిక చర్చలు దోహదపడుతాయన్న నమ్మకాన్ని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి వ్యక్తం చేశారు.

## ఆదోని జిల్లా చేసేంతవరకు పోరాటం ఆగదు

### జిల్లా సాధన కమిటీ జేఏసీ విద్యార్థి యువజన సంఘాలు

ఆదోని అర్బన్ పల్లె వెలుగు డిసెంబర్ 2




ఆదోని జిల్లా చేసేంతవరకు మా పోరాటం ఆగదు అని ఎమ్మిగనూరు లోనే ఆదోని జిల్లా సాధన జేఏసీ విద్యార్థి యువజన సంఘాల ఆధ్వర్యంలో ర్యాలీ భారీ ర్యాలీ అనంతరం సోమప్ప సర్కిల్లో మానవహారం ఏర్పాటు చేయడం జరిగింది ఈ సందర్భంగా %జీూజ% గౌరవ అధ్యక్షులు కమలే గణేష్ కన్వీనర్ శేఖర్ కో కన్వీనర్ కృష్ణ నాయకులు ఉదయ్ ఖాజా అఫ్రీది రఘు బతకన్నా మాట్లాడుతూకర్నూలు జిల్లాలో వెనుకబడినటువంటి పశ్చిమ ప్రాంతమైన ఆదోని ఎమ్మిగనూరు మంత్రాలయం పత్తికొండ ఆలూరు తో కూడినటువంటి నియోజకవర్గలను జిల్లా గా ప్రకటించేంతవరకు పెద్ద ఎత్తున ఉద్యమాలు ఉధృతం చేస్తూనే ఉంటామని వారు అన్నారు ముఖ్యంగా జిల్లా గా ఏర్పడితే విద్య వైద్యం అలాగే వ్యవసాయం ఇంకా మెరుగుపడతాయని అలాగే మైనర్ ఇరిగేషన్ ప్రాజెక్టులకు జిల్లాలకు కేంద్రం ప్రత్యేక గ్రాంట్ విడుదల చేస్తుందని వారు తెలిపారు ఆదోని కొత్త జిల్లాతో టెక్నికల్ కోర్స్ అయినటువంటి ఐఐటి విద్య అందుబాటులోకి వచ్చి కొత్త యూనివర్సిటీ కూడ మంజూరు అవుతాయని వారు ఉద్ఘటించారు కావున రాజకీయ నాయకులు పార్టీలు జిల్లా ఏర్పాటుకై నడుం బిగించాలని వారు డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో వివిధ విద్యార్థి యువజన ప్రజా మహిళా సంఘాల నాయకులు ఈరమ్మ రాజు మహేంద్ర బలరాం రాజీవ్ నాగరాజు చార్లెస్ రామతీర్థం అమ్రేష్ అనీఫ్ ఏసోబు ఏనుగు బాల సత్యనారాయణ రెడ్డి పిరు భాష






# రబీ సీజన్‌లో ఆరుతడి పంటలకే ప్రాధాన్యం ఇవ్వండి.

**– వరి పంటలు వేసుకోవద్దు.**
**జిల్లా మంత్రులు ఎన్ఎండి. ఫరూక్, బీసీ. జనార్ధన్ రెడ్డి.**
**ఎస్సార్బీసీ చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందిస్తాం.**
**జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా.**

పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.

రబీ సీజన్‌లో వరి పంటలకు బదులుగా ఆరుతడి పంటలను వేసుకోవాలని రాష్ట్ర న్యాయ, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్, రోడ్లు భవనాలు, మౌలిక సదుపాయాలు, పెట్టుబడుల శాఖా మంత్రి బి.సి. జనార్దన్ రెడ్డి రైతులకు విజ్ఞప్తి చేశారు. మంగళవారం కలెక్టరేట్ లోని పిజిఆర్ఎస్ హాలులో జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి గారి అధ్యక్షతన నీటిపారుదల సలహా మండలి సమావేశం జరిగింది. ఈ సమావేశంలో జిల్లా పరిషత్ చైర్మన్ ఎర్ర బోతుల పాపిరెడ్డి, ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ, శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి, పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి, నందికొట్కూరు ఎమ్మెల్యే గిత్త జయసూర్య, ప్రొద్దుటూరు ఎమ్మెల్యే వరదరాజులరెడ్డి, జాయింట్ కలెక్టర్ కొల్లా బత్తుల కార్తీక్, కేసీ కెనాల్ చైర్పర్సన్ రామలింగారెడ్డి తెలుగు గంగ ప్రాజెక్టు చైర్మన్ సంజీవ కుమార్ రెడ్డి ఎస్ఆర్బిసి చైర్పర్సన్ కె. రాజశేఖర్ రెడ్డి, సాగునీటి సంఘాల నాయకులు, ఇరిగేషన్ అధికారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రులు మాట్లాడుతూ రబీ పంటలకు సాగునీరు అందించే అంశంపై సుదీర్ఘంగా చర్చించిన పిదప వరి పంటలకు బదులుగా ఆరుతడి పంటలను వేసుకోవాలని సూచించారు. కేసీ కెనాల్, ఎస్సార్బీసీ, తెలుగు గంగ ఆయకట్టుల్లో ఎంతమేరకు నీరు విడుదల చేయాలి అనే అంశంపై ఇరిగేషన్ అధికారులతో సమగ్రంగా సమీక్షించామన్నారు. ఎస్సార్బీసీ చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. కేసీ కెనాల్ పరిధిలో తుంగభద్ర ప్రాజెక్ట్ గేట్లు కొత్తగా నిర్మించడంతో తాత్కాలిక ఇబ్బందులు ఎదురవుతున్నాయని, అందువల్ల 0%-120, 120-%150 కిలోమీటర్ల వరకు ఈ సీజన్‌లో నీటివిడుదల సాధ్యం కాదని ఎమ్మెల్యేలకు సూచించారు రైతులను ఆదుకోవడమే ప్రభుత్వ ఉద్దేశమని, ఏవైనా సమస్యలు తలెత్తితే రాష్ట్ర ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. తెలుగు గంగ ఆయకట్టు పరిధిలో మార్చి చివరి వరకు సాగునీరు అందించనున్నట్లు తెలిపారు.తుంగభద్ర ప్రాజెక్ట్ గేట్లు చాలా సంవత్సరాల క్రితం నిర్మించడంతో పూర్తిగా దెబ్బతిన్నాయని, ఆ కారణంగా కర్ణాటక%-%ఏపీ ప్రభుత్వాల సమన్వయంతో కొత్తగా గేట్ల నిర్మాణం చేపట్టినట్లు తెలిపారు. ఏ ప్రాజెక్ట్ మరమ్మత్తుల సమయంలోనైనా కొంతకాలం ఇబ్బందులు తలెత్తడం సహజమని, ఈ పరిస్థితిని రైతు సంఘాల నాయకులు అర్థం చేసుకోవాలని సూచించారు. భవిష్యత్తులో మరింత పెద్ద సమస్యలు రాకుండా ఉండేందుకు తుంగభద్ర బోర్డు అత్యవసరంగా మరమ్మతులు చేపట్టాల్సి వచ్చిందని మంత్రి చెప్పారు. ఇలాంటి సందర్భాల్లో ప్రజలకు వివరించాల్సిన బాధ్యత ప్రజాప్రతినిధులపై ఉందని, రాష్ట్ర ప్రభుత్వం కూడా దీనిపై పూర్తి సహకారం అందిస్తున్నదని తెలిపారు. రివర్స్ పంపింగ్ వంటి ప్రత్యామ్నాయ పద్ధతులపై ప్రభుత్వం పరిశీలన చేస్తుందని, ఈ మేరకు ఉన్నతస్థాయిలో చర్చిస్తామని మంత్రులు పేర్కొన్నారు. రైతు ప్రయోజనం కోసం అందుబాటులో ఉన్న ప్రతి అవకాశాన్నీ వినియోగిస్తామని స్పష్టం చేశారు. గతంలో రైతులకు నీటి సంఘాల సమావేశాలకు ఆహ్వానం ఇచ్చే పరిస్థితి కూడా లేకపోయినా, నేడు ప్రభుత్వమే రైతులను ఆహ్వానించి వారి సూచనలు స్వీకరిస్తున్నదని తెలిపారు. రైతు బాగుంటేనే రాష్ట్రం బాగుంటుందన్న సిద్ధాంతంతో ప్రభుత్వం పనిచేస్తుందని మంత్రులు స్పష్టం చేశారు.

జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ రైతుల శ్రేయస్సు కోసం రాష్ట్ర ప్రభుత్వం ఎల్లప్పుడూ కట్టుబడి ఉన్నదని, వారికి గిట్టుబాటు ధర కల్పించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. నంద్యాల జిల్లా పరిధిలో ఖరీఫ్ సీజన్‌లో నీటిపారుదల, ఆరుతడి పంటల ప్రణాళిక ప్రకారం ఆయకట్టు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. శ్రీశైలం రైట్ బ్రాంచ్ కెనాల్ (ఎస్సార్బీసీ) ద్వారా రబీ పంటలకు చివరి ఆయకట్టు వరకు సాగునీరు విడుదల చేసే నిర్ణయం తీసుకున్నట్లు వివరించారు. తెలుగు గంగ ప్రాజెక్ట్ పరిధిలో మార్చి 31 వరకు సాగునీరు అందించే వీలున్నదని, ఇప్పటికే శ్రీశైలం మండలంలోని వెలుగోడు, బండి ఆత్మకూరు మండలాల్లో వరి సాగు ప్రారంభమైనప్పటికీ, దిగువనున్న ఆళ్లగడ్డ నియోజకవర్గానికి వరి సాగునీరు ఇవ్వడం సమస్యగా ఉన్న కారణంగా ఆరుతడి పంటలకు మాత్రమే నీరు అందిస్తున్నట్లు తెలిపారు. కేసీ కెనాల్ పరిధిలో తుంగభద్ర డ్యామ్ గేట్ల మార్పు పనుల కారణంగా 0 నుండి 150 కిలోమీటర్ల మధ్య ఉన్న 48 వేల ఎకరాల ఆయకట్టుకు నీరు ఇవ్వడం కష్టసాధ్యమైందని, ఈ విషయాన్ని ప్రజాప్రతినిధుల సహకారంతో రాష్ట్ర ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లినట్లు చెప్పారు. అలాగే 0%-%120 కి.మీ పరిధిలోని మల్యాల, ముచ్చుమర్రిలకు రివర్స్ పంపింగ్ ద్వారా నీరు అందించే అవకాశమూ చాలా తగ్గిపోయిందని, ఈ పరిస్థితుల్లో రైతులు పంటలు వేస్తే నష్టం వాటిల్లే అవకాశం ఉందని రైతులకు ముందుగానే అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని ఆమె అన్నారు.150 నుండి 305 కిలోమీటర్ల వరకూ మిగిలిన ఆయకట్టుకు అందుబాటులో ఉన్న నీటి మేరకు మార్చి 31 వరకు ఆరుతడి పంటలకు మాత్రమే నీరు అందించనున్నట్లు చెప్పారు. సమావేశంలో తీసుకున్న నిర్ణయాలకు ప్రజాప్రతినిధులు, నీటి సంఘాల నాయకులు, రైతులు సహకరించాలని ఆమె కోరారు.జిల్లా పరిషత్ ఛైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి మాట్లాడుతూ ఈ సీజన్ భారీగా వర్షాలు పడి రిజర్వాయర్లు నిండినప్పటికీ రబీ పంటలకు నీళ్లు ఇవ్వలేకపోతున్నామన్నారు. తెలుగు గంగా, కెసి కాలువల ద్వారా స్థిరీకరించిన ఆయకట్టుకు డిస్ట్రిబ్యూటరీ సిస్టం సరిగా లేకపోవడం వల్లే మీరు ఇవ్వలేకపోతున్నట్లు తెలిపారు.ఆళ్లగడ్డ శాసనసభ్యులు భూమా అఖిలప్రియ మాట్లాడుతూ ఈ వర్షకాలంలో మంచి వర్షపాతం నమోదవడంతో రబీ కాలానికి నీరు అందుబాటులో ఉండటం రైతుల్లో ఆనందం కలిగించిందని, అందుకుగాను చివరి ఆయకట్టు వరకు నీటివిడుదల చేయాలని కోరారు. దీనిపై స్పందించిన జిల్లా కలెక్టర్ జిల్లాలో ప్రస్తుతం 16 టీఎంసీలు నీరు అందుబాటులో ఉన్నాయని, అదనంగా 5 టీఎంసీలు విడుదల చేసే అవకాశం లభిస్తే చివరి ఆయకట్టు వరకు నీరు అందించవచ్చని తెలిపారు.శ్రీశైలం శాసనసభ్యులు బుడ్డా రాజశేఖరరెడ్డి మాట్లాడుతూ సిద్ధాపురం చెరువు ద్వారా 23 వేల ఎకరాలకు నీరు అందించేలా చర్యలు ప్రారంభించినప్పటికీ, ప్రస్తుతం కేవలం 10 వేల ఎకరాలకే నీరు చేరుతున్నదని, మిగిలిన 13 వేల ఎకరాలకు కూడా నీరు అందేలా చర్యలు తీసుకోవాలని కోరారు.పాణ్యం శాసనసభ్యులు గౌరు చరిత మాట్లాడుతూ ఎస్సార్బీసీ వల్ల పాణ్యం మండలం, కొండజూటూరు గ్రామాల్లో పంటలు మునిగిన రైతులను ఆదుకోవడం కోసం 88 లక్షల ప్రతిపాదనలు ప్రభుత్వం పంపించామని, అలాగే తోగరచేడు గ్రామ రైతు నష్టపరిహారం కోసం 84 లక్షల ప్రతిపాదనలు పంపినట్లు తెలిపారు. ఖరీఫ్‌లో తుఫాను కారణంగా రైతులు భారీగా నష్టపోయారని, అందువల్ల ఏప్రిల్ 15 వరకు సాగునీరు ఇవ్వాలని ఆమె కోరారు. నందికొట్కూరు శాసనసభ్యులు గిత్త జయసూర్య మాట్లాడుతూ కేసీ కాలువ క్రింద ఉన్న రైతులకు నీరు ఇచ్చేందుకు కృషి చేయాలన్నారు.

## మద్యం తాగి వాహనం నడిపిన ట్రావెల్స్ బస్సు డ్రైవర్లకు15 రోజుల జైలు శిక్ష

ఆదోని పల్లె వెలుగు డిసెంబర్ 2

రోడ్డు ప్రమాదాల నివారణకు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపిఎస్ ఆదేశాల మేరకు కర్నూల్ పోలీసులు డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించారు.

120 మంది ప్రయాణికులతో బళ్లారి నుండి హైదరాబాద్ వెళ్తున్న ఐవిఆర్ ట్రావెల్స్ మరియు గీతా ట్రావెల్స్ ప్రైవేట్ బస్సులను సోమవారం రాత్రి ఆదోని పిసిఆర్ సర్కిల్ దగ్గర ఆదోని రెండో పట్టణ సీఐ రాజశేఖర్ రెడ్డి, పోలీసు సిబ్బందితో కలిసి డ్రంకెన్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించారు.

ఇద్దరు బస్సు డ్రైవర్లు, ఒక ద్విచక్ర వాహనదారుడు డ్రంక్ అండ్ డ్రైవ్ లో పట్టుబడ్డారు.ట్రావెల్స్ బస్ డ్రైవర్లకు ఆదోని జె ఎఫ్ సి ఎం కోర్టు వారు 15 రోజుల పాటు జైలు శిక్ష విధించారు.ఒక ద్విచక్ర వాహనదారుడు ఆదోని జె ఎఫ్ సి ఎం కోర్టు 3 రోజుల పాటు జైలు శిక్ష విధించారు. మద్యం తాగి వాహనాలు నడిపితే శిక్ష తప్పదు అని రెండో పట్టణ సిఐ రాజశేఖర్ రెడ్డి తెలిపారు.





## పెద్ద హరివణం మండలం వద్దు ఆదోని మండలమే ముద్దు

**కర్నూలు కలెక్టరేట్ వద్ద 16 గ్రామాల ప్రజల భారీ ధర్నా.**
**16 గ్రామాల విలీనం చేయడం వ్యతిరేకిస్తూ కలెక్టర్ కార్యాలయం ముట్టడి.**

ఆదోని పల్లె వెలుగు డిసెంబర్ 2

ఆదోని మండలంలోని 16 గ్రామాలను పెద్ద హరివణం మండలంలో విలీనం చేయడాన్ని వ్యతిరేకిస్తూ నేడు ఆయా గ్రామాల ప్రజలు, ప్రజాప్రతినిధులు కదంతొక్కారు. కర్నూలు జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద 16 గ్రామాల ప్రజలు భారీ ఎత్తున ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాకు పెద్ద హరివణం మండలం వద్దని, మా గ్రామాలను ఆదోని మండలంలోనే కొనసాగించాలని నినదించారు. ఈ మేరకు 16 గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు చేసిన ఏకగ్రీవ తీర్మాన పత్రాలను మరియు గ్రామ ప్రజల నుండి సేకరించిన సంతకాలతో కూడిన వినతి పత్రాన్ని జిల్లా కలెక్టర్ అందజేశారు. ప్రజాభిప్రాయాన్ని గౌరవించి, అధికారుల వెంటనే నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.

## భారత రత్న మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజపేయి విగ్రహ ఏర్పాటుకు భూమి పూజ.

**ఈ నెల 13 న విగ్రహ ప్రతిష్ఠ.**





పల్లె వెలుగు నంద్యాల.

భారతరత్న మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజపేయి విగ్రహ ఏర్పాటుకు భూమి పూజ నిర్వహించారు.నంద్యాల జిల్లా బిజెపి అధ్యక్షులు అభిరుచి మధు ఆధ్వర్యంలో నిర్వహించిన భూమి పూజ కు బిజెపి పార్టీ రాష్ట్ర నాయకులు చల్లపల్లి నరసింహారెడ్డి,సంధి రెడ్డి శ్రీనివాసులు ముఖ్య అతిథిగా హాజరయ్యారు.నంద్యాల ప్రభుత్వ ఆసుపత్రి ఎదురుగా ప్రధాన కూడలి వద్ద వేద పండితుల మంత్రోచ్చారణతో కొబ్బరి కాయ కొట్టి భూమి పూజ కు శ్రీకారం చుట్టారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత రత్న మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజపేయి శత జయంతి నీ పురస్కరించుకొని నంద్యాలలో ఆయన విగ్రహాన్ని ఏర్పాటు చేస్తున్నామన్నారు.నంద్యాల ప్రభుత్వ ఆసుపత్రి ఎదురుగా ప్రధాన కూడలి వద్ద విగ్రహం ఏర్పాటు సందర్భంగా భూమి పూజ నిర్వహించామన్నారు.ఈ నెల 13 న అతిరథ మహారథుల సమక్షంలో విగ్రహాన్ని ఏర్పాటు చేస్తున్నామన్నారు.భారత ప్రధాని హోదాలో ఉండి కూడా ప్రతిపక్ష నేతలతో కలిసిపోయేవారన్నారు.భారత దేశానికి ఎన్ని సంస్కరణలు చేసి ఆదర్శంగా నిలిచారన్నారు.నేటి తరం ఆయనను ఆదర్శంగా తీసుకోవాలన్నారు.జాతీయస్థాయి నాయకుల విగ్రహాలు ఏర్పాటుచేస్తే యువత వారి సేవలను గుర్తుచేసుకుంటారన్నారు.ఈ కార్యక్రమంలో బిజ్జం సుబ్బారెడ్డి, కసెట్టి కృష్ణ మూర్తి, కసెట్టి చంద్ర శేఖర్,తూము శివారెడ్డి,రమేష్, స్వామి రెడ్డి,యాలూరు నాగేశ్వర రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఆదోనినీ జిల్లా చేయకపోతే యుద్ధమే!

### కూటమి ప్రభుత్వంపై బుట్టా రేణుక ఫైర్ .. 16వ రోజు దీక్షలో అన్ని రాజకీయ పార్టీలు భారీ ఎత్తున కార్యకర్తలు తో దీక్ష శిబిరానికి బుట్ట రేణుక






**ఆదోని అర్బన్ పల్లె వెలుగు డిసెంబర్ 2**

ఆదోనిని జిల్లాగా ప్రకటించకపోతే ఊరుకునేది లేదని మాజీ ఎంపీ బుట్టా రేణుక కూటమి ప్రభుత్వాన్ని హెచ్చరించారు. 16వ రోజు జరుగుతున్న రిలే నిరాహార దీక్షకు భారీ ఎత్తున కార్యకర్తలతో వచ్చి మద్దతు తెలిపారు. ఐదు నియోజకవర్గాల ప్రజల ఆకాంక్షను నెరవేర్చకపోతే పోరాటం ఉధృతం చేస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఆదోని మాజీ ఎమ్మెల్యే సాయి ప్రసాద్ రెడ్డిగారు, మున్సిపల్ చైర్ పర్సన్ లోకేశ్వరి నాగరాజు గారు, మున్సిపల్ వైస్ చైర్మన్ నరసింహులు, కౌన్సిలర్లు ఫాయాజ్, బాలాజీ, శ్రీలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# ఆదోనిని జిల్లాగా ప్రకటించాలి..

### ఆదోని జిల్లా సాధన ఉద్యమంలో ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావాలి.. ఆదోని జిల్లా సాధన జెఏసి నాయకులు ఏం.రాజు..



**కోసిగి, డిసెంబర్ - 02 (పల్లె వెలుగు):**

ఆదోని జిల్లా సాధనే లక్ష్యంగా నిర్వహించే ఉద్యమంలో ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావాలని ఆదోని జిల్లా సాధన జెఏసి సభ్యులు ఏం.రాజు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మద్రాస్ రాజధాని ఉన్న కాలంలోనే ఆదోని మున్సిపాలిటీగా అవతరించిందని, అలాంటి ప్రాంతం ఇప్పటికి అభివృద్ధికి నోచుకోలేదని వారు అన్నారు. దీనికి ప్రధానమైన కారణం ఈ ప్రాంతంలో ఉన్నటువంటి ప్రజలు ఏది గట్టిగా అడగకపోవడం, ప్రశ్నించకపోవడమేనని వారు తెలిపారు. ఆదోని జిల్లా ఏర్పాటుపై పోరాటం దశాబ్దాల చరిత్రను దాటే విధంగా ఉండాలని, అలాంటప్పుడే మనం విజయం సాధించగలం అని వారు అన్నారు. ఈ పోరాటంలో ప్రతి ఒక్కరు రోడ్డుపైకి వచ్చి నినాదించాలని వారు కోరారు. జిల్లా సాధన న్యాయమైన డిమాండ్ అని ఈ నేపథ్యంలో ప్రజలు మేలుకోకపోతే ఇంకా వెనుకు బడుతనానికి దారితీస్తుందని వారన్నారు. ప్రస్తుతం ఉన్న కర్నూలు జిల్లాకు ఎలాంటి పనికి వెళ్లినా కూడా సుమారుగా మన ప్రాంతాల నుంచి 100 కిలోమీటర్లు పైగానే వెళ్ళవలసి వస్తుందని, దీనివల్ల వృద్ధులకు, రైతులకు, మహిళలకు, విద్యార్థులకు ఇది నిత్యమైన బాధగానే మిగిలిందని వారు తెలియజేశారు. ఈ బాధను ప్రభుత్వం గుర్తించినప్పటికీ జిల్లా నిర్ణయం రాకపోవడం నిరాశ కలిగిందని వారు అన్నారు. ఈ తరుణంలో ప్రజలు మేల్కొని ఉద్యమం తీవ్రస్థాయికి తీసుకు వెళ్లాల్సిన అవసరం ఎంతైనా ఉందని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నవీన్ కుమార్, ఈరేష్, నాగరాజు, మల్లి, తదితరులు పాల్గొన్నారు.

# పారిశుద్ధ కార్మికుల కుటుంబాలకు కారుణ్య నియమించాలి





### వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పార్లమెంటు సభ్యురాలు బుట్టా రేణుక డిమాండ్

**ఎమ్మిగనూరు పల్లె వెలుగు డిసెంబర్ 2**

ఏఐటీయూసీఐ, ఐఎఫ్టియు ఆధ్వర్యంలో జరుగుతున్న పారిశుద్ధ కార్మికుల 16వ రోజు నిరాహార దీక్షలకు వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కర్నూలు పార్లమెంట్ సమన్వయకర్త బుట్టా రేణుక సంఘీభావం ప్రకటించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ విధులు నిర్వహిస్తూనే మరణించిన 13 మంది పారిశుద్ధ కార్మికుల కుటుంబాలను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని, మానవ దృక్పథంతో కారుణ్య నియమం కింద ఉద్యోగాలు కల్పించాలని డిమాండ్ చేశారు.కరోనా సమయంలో ప్రాణాలను పణంగా పెట్టి సేవ చేసిన పారిశుద్ధ కార్మికుల సేవలు అపూర్వమని, విపత్తులు వచ్చిన ప్రతిసారి ముందుండి పనిచేసిన ఈ కార్మికుల కుటుంబాలను నిర్లక్ష్యం చేయడం తీవ్రంగా ఖండించదగ్గ విషయమని ఆమె పేర్కొన్నారు.ఇతర మున్సిపాలిటీల్లో చనిపోయిన కార్మికుల కుటుంబాలకు ఔట్సోర్సింగ్ ఉద్యోగాలు మదనపల్లె హిందూపురం పుట్టపర్తి గుత్తి సాలూరు డోన్ మున్సిపాలిటీలలో ఇవ్వగా, స్థానిక మున్సిపాలిటీలో ఇప్పటివరకు ఒక్క కుటుంబానికీ ఉద్యోగం ఇవ్వకపోవడం బాధాకరమని తెలిపారు. సమస్యను వెంటనే పరిష్కరించేందుకు కలెక్టర్‌తో మాట్లాడి చర్యలు తీసుకుంటానని బుట్టా రేణుక భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ కార్యదర్శి జి. రంగన్న, సిపిఐ (ఎంఎల్%-%న్యూడెమోక్రసీ) జిల్లా నాయకులు రాజు, ఏఐటీయూసీ నాయకులు తిమ్మ గురుడు, విజయేంద్ర, కార్మిక నాయకులు ఎల్లప్ప, శివకృష్ణ, ప్రతాప్, హరి ప్రసాద్, సల్మాన్, మునీంద్ర, ఇస్మాయిల్, లక్ష్మన్న, అరిఫ్, సురేష్ వైఎస్ఆర్సీపీ నాయకులు బుట్టా ప్రతుల్, మున్సిపల్ వైస్ చైర్మన్ మున్సిపల్ కౌన్సిలర్లు మరియు పార్టీ కార్యకర్తలు పాల్గొని మద్దతు ప్రకటించారు.

# విద్యార్థుల భవిష్యత్తు కోసం భద్రత ప్రమాణాలు పాటించాలి

### మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ రవి శంకర్

**ఆళ్లగడ్డ ప్రతినిధి డిసెంబర్ 2, పల్లె వెలుగు**



ప్రైవేట్ స్కూల్స్, కళాశాలల బస్సు డ్రైవర్లు విద్యార్థుల భవిష్యత్ కోసం భద్రత ప్రాణాలు పాటించాలని, అట్లు పాటించని వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ రవి శంకర్ తెలిపారు. మంగళవారం స్థానిక వ్యవసాయమార్కెట్ యార్డ్ లో ఆళ్లగడ్డ పట్టణంలోని ప్రైవేట్ స్కూల్స్, కళాశాలల బస్సులు అలాగే సిరివెళ్ల మండలం ఎర్రగుంట్ల దొర్నిపాడు మండల కేంద్రంలో బస్సులను తనిఖీ చేయడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా విద్యార్థుల భద్రత పై తనిఖీ చేసి, డ్రైవర్లకు, క్లీనర్లకు సమావేశం నిర్వహించారు.ఆయన మాట్లాడుతూ ప్రతి వాహనానికి అత్యవసర ద్వారం వద్ద ఎటువంటి అడ్డంకులు లేకుండా చూడాలన్నారు. హ్యాండ్ బ్రేక్ సాధారణ బ్రేక్ లలో ఏవైనా లోపాలు ఉంటే సరిచేసుకోవాలని సూచించారు. బస్సులలో అప్పర్ ఇండికేటర్ లైట్స్ ఉండాలని, డ్రైవర్ విధినిర్వహణలో మద్యంతాగి డ్రైవ్ చేయకూడదని, అలాగే డ్రైవింగ్ చేస్తూ సెల్ ఫోన్ లో మాట్లాడుతూ బస్సు నడపడం సరికాదన్నారు. డ్రైవర్లు ఎవరైనా అలా చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రతి బస్సులో డ్రైవర్తోపాటు క్లీనర్ తప్పనిసరి గావుండాలన్నారు. డ్రైవింగ్ హెవీ లైసెన్స్ కలిగి ఉండాలని కూడా సూచించారు. విద్యార్థుల భవిష్యత్తు కోసం భద్రత ప్రమాణాలు పాటించకపోతే కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు.



# అగసనూరు గ్రామానికి చెందిన మహిళ బస్సు లోనే స్పృహ కోల్పోయింది..

### ఇద్దరు మహిళలకు చిచ్చు పెట్టిన ఫ్రీ బస్సు..

**కోసిగి, డిసెంబర్ - 02 (పల్లెవెలుగు):**

ఆర్టీసీ బస్సులో సీటు కోసం ఇద్దరు మహిళలు గొడవపడి గాయాలు చేసుకున్న సంఘటన కర్నూలు జిల్లా కోసిగి బస్ స్టాండ్ లోని ఆదోని వెళ్లే బస్సులో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే తుంగభద్ర నుండి కోసిగి మీదుగా ఆదోని వెళుతున్న 0121 నంబర్ గల బస్సులో అగసనూరు గ్రామానికి చెందిన మహిళా మరియు కోసిగి గ్రామానికి చెందిన మహిళ ఇద్దరు కలిసి వాగ్వాదం చేసుకోవడంతో, అది కాస్త పెద్దది కావడంతో ఇద్దరు జుట్టు పట్టుకొని గొడవపడి ఒకరిపై ఒకరు కొట్టుకున్నారు. అగసనూరు గ్రామానికి చెందిన మహిళ బస్సు లోనే స్పృహ కోల్పోయింది. డ్రైవర్ కండక్టర్ చేసేది ఏమి లేక ఇద్దరికీ సర్ది చెప్పి, బస్సు ముందు కదిలించారు.

# బూత్ స్థాయి నుంచే పార్టీ బలోపేతం: కమ్మరి పార్వతమ్మ

**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో**



శ్రీశైలం నియోజకవర్గంలోని ఆత్మకూరు, వెలుగోడు టీడీపీ కార్యాలయాల్లో పార్టీ ఆదేశాల మేరకు సోమవారం బూత్ స్థాయి విశ్లేషణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి రాష్ట్ర విశ్వబ్రాహ్మణ సంక్షేమ, అభివృద్ధి కార్పొరేషన్ చైర్ పర్సన్ కమ్మరి పార్వతమ్మ హాజరయ్యారు.

ఈ సందర్భంగా సంజీవనగర్ తండా, పెద్ద అనంతాపురం, కరివేన, వెలుగోడు, గుంతకందాల, రేగడ గూడూరు పరిధిలోని 7 పోలింగ్ బూతుల్లో (నెం. 87, 89, 94, 97, 112, 122, 127) క్షేత్రస్థాయి పరిస్థితులను ఆమె సమీక్షించారు. ఆయా బూతుల్లోని జనాభా వివరాలు, అక్కడ నెలకొన్న ప్రధాన సమస్యలపై ఆరా తీసి, ప్రాథమిక వివరాలను నమోదు చేసుకున్నారు.ఈ కార్యక్రమంలో మండల సమన్వయకర్త అన్నారపు శేషిరెడ్డి, వెలుగోడు సొసైటీ చైర్మన్ మండ్ల శంకరరెడ్డి, టౌన్ అధ్యక్షులు మహ్మద్ రసూల్, క్లస్టర్ ఇన్చార్జిలు దినకర్, రవీంద్రబాబు, రజనీకాంత్ రెడ్డి, కార్యకర్తలు పాల్గొన్నారు.

# దేవస్థానం హుండీ ముడుపులు లెక్కింపు.

**బేతంచెర్ల డిసెంబర్ 2 ( పల్లెవెలుగు):**



మద్దులేటి నరసింహ స్వామివారి దేవస్థానం నందు, శ్రీ స్వామి అమ్మవార్లకు భక్తులు సమర్పించిన ముడుపులు కానుకల హుండీ లెక్కింపు తేది. 03-12-2025 న బుధవారం నాడు నిర్వహించనున్నారు. ఉకమీషనర్ %c% కార్యనిర్వహణాధికారి ఎం. రామాంజనేయులు ఆధ్వర్యంలో దేవాదాయ శాఖ పర్యవేక్షణాధికారి బ్రహ్మానంద రెడ్డి సమక్షంలో బేతంచెర్ల పోలీసువారి బందోబస్త్ లో హుండీ లెక్కింపు చేయనున్నారు.తేది.30-10-2025 నుండి 01-12-2025 వరకు 33 రోజులకు వచ్చిన ముడుపులు కానుకలను లెక్కించనున్నారని ఉపకమిషనర్ %c% కార్య నిర్వహణ అధికారి ఎం. రామాంజనేయులు తెలిపారు.

# దాడి, వేధింపుల కేసులో ఇద్దరికి ఏడాది జైలు

## తీర్పు వెల్లడించిన ఎక్సైజ్ కోర్టు..
## వివరాలు వెల్లడించిన ఎస్పీ విక్రాంత్ పాటిల్



**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో**

మహిళపై దాడి, వేధింపులకు పాల్పడిన కేసులో ఇద్దరు నిందితులకు ఏడాది జైలు శిక్ష విధిస్తూ కర్నూలు ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ కోర్టు సోమవారం తీర్పు వెల్లడించింది. జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ తెలిపిన వివరాల ప్రకారం... కర్నూలు త్రీటౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో 2018లో ఉప్పరి లక్ష్మీదేవి అనే మహిళపై పిడతల వెంకటస్వామి, పిడతల లక్ష్మీదేవిలు దాడికి పాల్పడ్డారు. బాధితురాలి ఫిర్యాదు మేరకు అప్పట్లో పోలీసులు ఐపీసీ 323, 417, 354, 506, 509 రెడ్ విత్ 34 సెక్షన్ల కింద కేసు (క్రైమ్ నెం. 333/2018) నమోదు చేశారు.ఈ కేసుపై డీఎస్పీ బాబు ప్రసాద్ పర్యవేక్షణలో త్వరితగతిన దర్యాప్తు పూర్తి చేసి కోర్టులో చార్జిషీటు దాఖలు చేశారు. విచారణలో భాగంగా ఏపీపీ గోపాలకృష్ణ కోర్టులో బలమైన వాదనలు వినిపించి, నేరాన్ని రుజువు చేయడంలో కీలకపాత్ర పోషించారు. సాక్ష్యాధారాలను పరిశీలించిన ఎక్సైజ్ కోర్టు జడ్జి అనిల్ కుమార్... నేరం రుజువు కావడంతో నిందితులైన పిడతల వెంకటస్వామి, పిడతల లక్ష్మీదేవిలకు ఏడాది జైలు శిక్ష విధిస్తూ తీర్పు చెప్పారు.పోలీసులకు అభినందన: కోర్టులో పెండింగ్‌లో ఉన్న కేసుల విచారణ త్వరగా పూర్తయ్యేలా చర్యలు తీసుకుంటున్నామని ఎస్పీ తెలిపారు. ఈ కేసులో సాక్షులను సకాలంలో కోర్టులో హాజరుపరిచిన కానిస్టేబుళ్లు తిక్కస్వామి, జాన్సన్‌లను ఎస్పీ విక్రాంత్ పాటిల్ ప్రత్యేకంగా అభినందించారు.

## నేడు మార్కెట్ యార్డ్ వైస్ ఛైర్మెన్ గా బసిరెడ్డి రవీంద్రారెడ్డి ప్రమాణస్వీకారం



**పోరుమామిళ్ల డిసెంబర్ 02( పల్లె వెలుగు)**

బద్వేల్ పట్టణంలో నేడు జరుగు మార్కెట్ యార్డ్ కమిటీ ప్రమాణ స్వీకారోత్స వాల్లో భాగంగా బసిరెడ్డి రవీంద్రారెడ్డి బద్వేల్ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ గా ప్రమాణ స్వీకారం చేయబోతున్నారు. ఈ సందర్భంగా పోలిరెడ్డి, హుస్సేనయ్య, కృష్ణారెడ్డి, శంకర్ రెడ్డి, రవీంద్రారెడ్డి నరసింహారెడ్డి, వెంకటరెడ్డి, వినోద్, రామచంద్రారెడ్డి, పలువురు మిత్రులు, అభిమానులు, స్నేహితులు అంతా మంచి జరగాలని కోరుకుంటూ రవీంద్రారెడ్డికి శుభాకాంక్షలు తెలపడం జరిగింది.



## ప్రపంచ వికలాంగుల దినోత్సవం సదస్సు వాయిదా

### దివ్యాంగు పోరాట సమితి కమిటీ నిర్ణయం.

**బద్వేల్ డిసెంబర్2 (పల్లె వెలుగు )**

బద్వేలు పట్టణం లో ఈనెల డిసెంబర్ 07 తేదీన జరగవలసిన ప్రపంచ వికలాంగుల దినోత్సవం సదస్సును అనివార్య కారణాలవల్ల వాయిదా వేయడమైనదని ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఇండ్ల ఓబులేసు తెలియజేశారు. బద్వేల్ పట్టణం సిద్ధవటం రోడ్డు లో ఉన్న మార్కెట్ యార్డులో సంఘం సభ్యులు సమావేశం జరిగింది అనంతరం ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. తదుపరి తేదీని తర్వాత ప్రకటిస్తామని తెలిపారు.ఈ సమవేశానికి పి బాలు గౌరవ సలహాదారులు,ఆహ్వానితులు పి రమణ, దివ్యాంగుల పోరాట సమితి బద్వేల్ పట్టణ కమిటీ అధ్యక్షులు గొడుగునూరు బాలరాజు ప్రధాన కార్యదర్శి చింతకుంట రఫీ పట్టణ,ఉపాధ్యక్షులు ఖాదర్బాషా సహాయ ఉపాధ్యక్షులు కదిరుల్ల, కోశాధికారి %ఎఎ% మౌలాలి,సభ్యులు హుస్సేన్, లక్ష్మీ పాలెం గుర్రయ్య, తదితరులు పాల్గొన్నారు.

## వృద్ధురాలిపై దాడి.. గొలుసు చోరీ

### 24 గంటల్లో నిందితురాలి అరెస్ట్ – తులం బంగారం, కత్తి స్వాధీనం



**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో**

నగరంలో వృద్ధురాలిపై దాడి చేసి బంగారు గొలుసును దొంగిలించిన ఘటనలో ఓ మహిళను పోలీసులు 24 గంటల్లోనే అరెస్ట్ చేశారు. సీఐ శేషయ్య వివరాల ప్రకారం.. ధనలక్ష్మి నగర్‌కు చెందిన దేవమ్మ (67) ఆదివారం జయరాం నగర్ మీదుగా వస్తుండగా, జొహరాపురంకు చెందిన యాస్మిన్ బుర్కా ధరించి వెనుక నుంచి దాడి చేసింది. వృద్ధురాలిని కిందపడేసి, గొంతుపై కాలు పెట్టి తులం గొలుసు లాక్కెళ్లింది.

ఎస్పీ విక్రాంత్ పాటిల్, డీఎస్పీ బాబు ప్రసాద్ ఆదేశాల మేరకు త్రీటౌన్ పోలీసులు గాలింపు చేపట్టి, సోమవారం జొహరాపురం రోడ్డులో నిందితురాలిని అదుపులోకి తీసుకున్నారు. చోరీ చేసిన గొలుసును నందికొట్కూరులో అమ్మేందుకు వెళ్తుండగా పట్టుకున్నారు. ఆమె వద్ద నుంచి గొలుసు, కత్తి, కత్తెర, సెల్ ఫోన్ స్వాధీనం చేసుకున్నారు. నిందితురాలికి కోర్టు 15 రోజుల రిమాండ్ విధించింది. కేసును త్వరగా ఛేదించిన సీఐ శేషయ్య, కానిస్టేబుళ్లు పరమేష్, రాముడు, సుచిత్రలను ఎస్పీ అభినందించారు.



## మృతి చెందిన స్నేహితుని కుటుంబానికి ఆర్థిక సహాయం

### 2007-2008 పదవ తరగతి బ్యాచ్ తోటి స్నేహితులు 16,500 రూపాయలు ఆర్థిక సహాయం...

**( పల్లె వెలుగు న్యూస్ )**

పెద్దకడుబూరు మండలం డిసెంబర్ 02 :- మండల కేంద్రమైన పెద్దకడుబూరు కు చెందిన జిలకర పులిరాజు అనారోగ్యంతో సోమవారం మృతి చెందారు. మృతుడు జె. పులిరాజు స్నేహితుని మరణ వార్తను తెలుసుకున్న పదవ తరగతి 2007-2008 బ్యాచ్ కు చెందిన తోటి స్నేహితులందరు కలిసి మంగళవారం మృతదేహానికి నివాళు లు అర్పించారు. అనంతరం మృతి చెందిన స్నేహితుని కుటుంబానికి మట్టి ఖర్చుల నిమిత్తం తోటి స్నేహితులందరు కలిసి 16500 రూపాయల నగదును అందజేశారు. మృతునికి భార్య మరియు ఇద్దరు పిల్లలు ఉన్నారు. తోటి స్నేహితుడి మరణ వార్తను జీర్ణించుకోలేకపోతున్నామని, అలాగే మృతి చెందిన స్నేహితుని కుటుంబ సభ్యులకు భవిష్యత్ లో అండగా ఉంటామని తోటి స్నేహితులు భరోసా ఇచ్చారు...

## పర్యావరణ పరిరక్షణలో విద్యార్థుల ముందడుగు పెంచిన మొక్కలకు బహుమతులు

**కాశినాయన, డిసెంబర్.02 (పల్లె వెలుగు)**

పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని ఆంగ్ల ఉపాధ్యాయుడు, రాష్ట్రపతి అవార్డు గ్రహీత దాదా పీర్ పేర్కొన్నారు. ఈ ఏడాది జూలై 5న జరిగిన మెగా పేరెంట్స్%-%టీచర్స్ మీటింగ్ ( పిటిఎం ) సందర్భంగా విద్యార్థులకు అందజేసిన మొక్కలను ప్రేమగా పెంచిన వారిని మంగళవారం ప్రత్యేకంగా సన్మానించారు.ఈ సందర్భంగా ఉపాధ్యాయుడు దాదా పీర్ మాట్లాడుతూ, "పర్యావరణ సంరక్షణలో ప్రతి విద్యార్థి తమ వంతు పాత్రను నిజాయితీగా నిర్వర్తించాలి. మొక్కలను కాపాడటం, పెంచడం సమాజానికి చేసే గొప్ప సేవ," అని అన్నారు. విద్యార్థులు మొక్కలను ఎంత శ్రద్ధగా పెంచుతున్నారో తెలుసుకోవడానికి స్వయంగా వారి ఇళ్లకు వెళ్లి పరిశీలించామని చెప్పారు.

పర్యావరణంపై మక్కువ పెంచేందుకు ప్రోత్సాహకంగా మొక్కలను జాగ్రత్తగా పెంచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. పాఠశాలలో పంపిణీ చేసిన మొక్కలను బాధ్యతగా పెంచిన సుజిత, రాహుల్, ఖాసిం పీరా, హుస్సేన్, జాన్ వెస్లీ, కార్తీక్ తదితర విద్యార్థులను దాదా పీర్ అభినందించారు.ఈ కార్యక్రమంలో విద్యార్థులు, స్థానికులు పాల్గొన్నారు.

## జెడ్పీ హైస్కూల్‌కు పూర్వ విద్యార్థుల సత్కార్యం – మినరల్ వాటర్ ప్లాంట్ బహుకరణ



**కలసపాడు డిసెంబర్ 02 ( పల్లె వెలుగు)**

మండల కేంద్రమైన కలసపాడులోని బాలుర జిల్లా పరిషత్ హైస్కూల్‌కు 1986-87 విద్యాసంవత్సరానికి చెందిన పూర్వ విద్యార్థులు మినరల్ వాటర్ ప్లాంట్‌ను బహూకరించారు. విద్యార్థుల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని స్కూల్ అభివృద్ధికి తోడ్పడాలనే ఉద్దేశంతో ఈ సేవా కార్యక్రమాన్ని చేపట్టినట్లు వారు తెలిపారు.ఈ సందర్భంగా పాఠశాల హెడ్‌మాస్టర్ రమణయ్య మాట్లాడుతూ, "స్కూల్‌కు ఎంతో కీలకమైన నీటి సౌకర్యాన్ని అందించిన 1986-87 బ్యాచ్ పూర్వ విద్యార్థులకు మా హృదయపూర్వక కృతజ్ఞతలు" అని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో మహబూబ్ బి, స్కూల్ చైర్మన్ సావిత్రి, పూర్వ విద్యార్థులు కృష్ణవేణి, సునీత, రత్న ప్రభాకర్, నారాయణ, సుధాకర్ రెడ్డి, వెంకటేశ్వర్లు, మస్తాన్, అబ్దుల్ తదితరులు పాల్గొన్నారు.

# సర్పంచ్ అభ్యర్థుల్ని బెదిరిస్తే కఠిన చర్యలు తప్పవు

**వెల్దండ డిసెంబర్ 2 పల్లె వెలుగు దినపత్రిక:**
వెల్దండ మండల పరిధిలోని రాగాయిపల్లి గ్రామ స్థానిక ఎన్నికల్లో ఏకగ్రీవ తీర్మానం ప్రయత్నం విఫలమైంది. గ్రామ సర్పంచ్ స్థానానికి 8 మంది అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేశారు. ఈ నేపథ్యంలో సోమవారం రాగాయిపల్లి గ్రామస్తులు ఏకగ్రీవం కోసం ప్రత్యేక సమావేశం నిర్వహించి బహిరంగ వేలం వేశారు. సామ వెంకటయ్య అనే సర్పంచ్ అభ్యర్థి గ్రామ అభివృద్ధికి 25 లక్షలు చెల్లిస్తానని గ్రామస్తుల సమక్షంలో ఒప్పుకోవడం జరిగింది. ఆరుగురు సర్పంచ్ అభ్యర్థులు ఏకగ్రీవానికి సుముఖత వ్యక్తం చేయగా, ఒక అభ్యర్థి గణేష్ సంతకం చేయకుండా వెళ్ళిపోయారు. అనంతరం ఐదు లక్షల ఇవ్వాలని సూచిస్తున్నారని, ఏకగ్రీవానికి ఒప్పుకోవాలని, బలవంతం చేస్తున్నారని సామాజిక మాధ్యమాల్లో వీడియోలు పోస్ట్ చేశారు. దీంతో జిల్లా ఎస్పీ సంగ్రామ్ సింగ్ పాటిల్ ఆదేశాల మేరకు కల్వకుర్తి ఆర్డిఓ జనార్దన్ రెడ్డి, తహసిల్దార్ కార్తీక్ కుమార్, ఎంపీడీవో సత్యపాల్ రెడ్డి, సీఐ విష్ణువర్ధన్ రెడ్డి, ఎస్సై కురుమూర్తి వెళ్లి ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూసుకోవాలని స్థానికులను సూచించారు. సర్పంచ్ అభ్యర్థి గణేష్ కోసం గాలింపు జరుగుతుందని ఎస్ఐ కురుమూర్తి తెలిపారు.







## ఇసుక టిప్పర్ కింద పడి ఇద్దరు యువకుల దుర్మరణం

### - మరొకరికి తీవ్ర గాయాలు.. కర్నూలు సంతోష్ నగర్ వద్ద ఘటన

**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో**
జాతీయ రహదారి (%చీఎ%-44)పై మంగళవారం సాయంత్రం జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో ఇద్దరు యువకులు మృతి చెందారు. ట్రాఫిక్ సీఐ తెలిపిన వివరాల ప్రకారం.. గూడూరుకు చెందిన చంద్రమోహన్, సుమన్, ఎమ్మిగనూరుకు చెందిన నవీన్ ముగ్గురూ కలిసి బైక్‌పై హైదరాబాద్ వైపు నుంచి బళ్లారి చౌరస్తా వైపు వెళ్తున్నారు.
సంతోష్ నగర్ లోకాయుక్త కార్యాలయం సమీపంలోకి రాగానే.. అదే దిశలో వెళ్తున్న ఇసుక టిప్పర్ పక్కన వెళ్తుండగా బైక్ అదుపుతప్పి కిందపడింది. దీంతో టిప్పర్ వెనుక టైర్లు వారిపై నుంచి వెళ్లడంతో చంద్రమోహన్, సుమన్ అక్కడికక్కడే మృతి చెందారు. తీవ్రంగా గాయపడిన నవీన్‌ను చికిత్స కోసం కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రి (%++ఎ%)కి తరలించారు. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాలను ఆసుపత్రికి తరలించి, కేసు నమోదు చేశారు.

## చదువుకు పేదరికం అడ్డు కాదు.. రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్.



**వెల్దండ డిసెంబర్ 2 పల్లె వెలుగు దినపత్రిక**
పేద విద్యార్థుల చదువుకు తాను నిరంతరం కృషి చేస్తున్నట్లు రాష్ట్ర ఆహార కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. మంగళవారం వెల్దండ మండల కేంద్రంలో ఇంజనీరింగ్ చదువుతున్న ఓ విద్యార్థికి ఆయన సొంత నగదు తో ల్యాప్ టాప్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. చదువుకు పేదరికం అడ్డు కాదని, ఆసక్తి ఉంటే ఏ శక్తి మనలను ఆపలేదని, నిరంతరం కృషి పట్టుదలతో ఎంతటి విజయాన్నైనా సాధించవచ్చని తెలిపారు. ప్రతీ ఒక్కరూ సేవా దృక్పథంతో గ్రామీణ ప్రాంతంలోని పేద విద్యార్థులకు సహాయ సహకారాలు అందించాలని ఆయన అన్నారు.

## గ్రామ అభివృద్ధే నా ఏకైక లక్ష్యం

**(మన పల్లెవెలుగు కోహీర్/ జహీరాబాద్)**



సంగారెడ్డి జిల్లా కోహీర్ మండలంలోని వెంకటాపూర్ గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి తాటిపల్లి రత్నం ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ గ్రామ అభివృద్ధే తన ఏకైక లక్ష్యమని చెప్పారు. , గ్రామ అభివృద్ధిలో ప్రతి ఒక్కరి భాగస్వామ్యం అవసరమని అన్నారు. మౌలిక వసతుల మెరుగులు, పాథ్‌లైటింగ్, శుద్ధి నీటి సరఫరా, రోడ్ల అభివృద్ధి, వ్యవసాయానికి మద్దతు, మహిళల సాధికారతుప్రతి రంగంలో సమగ్ర అభివృద్ధికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అదేవిధంగా యువత గ్రామ అభివృద్ధిలో చురుకైన పాత్ర పోషించాలని పిలుపునిచ్చారు. గ్రామ ప్రజల నమ్మకానికి తగిన విధంగా సేవలు అందిస్తూ వెంకటాపూర్ ను ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతానని తెలిపారు.



## కంటోనీపల్లి సర్పంచ్ గా మమత లక్ష్మణ స్వామి ఏకగ్రీవం.

**వెల్దండ డిసెంబర్ 2 పల్లె వెలుగు దినపత్రిక:**
మండల పరిధిలోని కంటోనిపల్లి గ్రామపంచాయతీ సర్పంచ్ గా మమత లక్ష్మణ స్వామి ని ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గ్రామస్తులు మంచితనాన్ని మెచ్చి మాపై నమ్మకంతో సర్పంచ్ గా ఏకగ్రీవంగా ఎన్నుకున్నందునా గ్రామస్తులందరికీ పేరుపేరునా హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో, స్థానిక ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సహకారంతో కంటోనీ పల్లి గ్రామ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని చెప్పారు.

## కర్నూలు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పాలకుర్తి తిక్కారెడ్డి ని మర్యాద పూర్వకంగా కలిసిన వడ్డేర కుల సంఘం జాతీయ అధ్యక్షులు శ్రీధర్..



**కోసిగి, డిసెంబర్ - 02 (పల్లెవెలుగు):** కర్నూలు లో వడ్డే ఓబన్న విగ్రహా నిర్మాణం కోరకు కర్నూలు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పాలకుర్తి తిక్కారెడ్డి ని హైదరాబాద్ లో మర్యాద పూర్వకంగా కలిసి వడ్డే ఓబన్న విగ్రహా నిర్మాణం కోరకు మాకు సహాయ సహకారాలు అందిచాలని కర్నూలు జిల్లా వడ్డేర సంఘం నాయకులు తెలుగు యువత జిల్లా ఉపాధ్యక్షులు సినీ నటుడు సాతనూరు మంజునాథ్ ఆధ్వర్యంలో వడ్డేర కుల సంఘం జాతీయ అధ్యక్షులు శ్రీధర్, జాతీయ పారిశ్రామికవేత్త క్రిష్ణయ్య, తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు శివకూమర్, జాతీయ యువజన అధ్యక్షులు వేముల భరత్ తదితరులు కలిశారు. అనంతరం పాలకుర్తి తిక్కారెడ్డి మాట్లాడుతూ కర్నూలు లో వడ్డే ఓబన్న విగ్రహా నిర్మాణం ఏమి కావాలో అన్ని సహాయం చేస్తాం అని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో వడ్డేర సంఘం నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల నిబంధనలు ఉల్లంఘించిన సర్పంచ్ అభ్యర్థి పై కేసు నమోదు.



**వెల్దండ డిసెంబర్ 2 పల్లె వెలుగు దినపత్రిక:**
మండలంలోని ఓ సర్పంచ్ అభ్యర్థిపై పోలీసులు ఎన్నికల నిబంధన కేసు నమోదు చేశారు. మండల పరిధి లోని మృతి చెందిన కామ వెంకటయ్య సర్పంచ్ గా పోటీ చేస్తున్నాను. ఈ క్రమంలో వెంకటయ్య గ్రామస్తులతో సమావేశం ఏకగ్రీవం అనేందుకు ప్రలోపెట్టేందుకు ఉంచాలని ఆరోపణలు వచ్చాయి. దీంతో ఫ్లయింగ్ స్క్వాడ్ ఇంచార్జ్ చిదానంద ఇచ్చిన ఫిర్యాదు మేరకు మంగళవారం వెంకటయ్య పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై కురుమూర్తి తెలిపారు.

## అనుమతి లేని ఇసుక ట్రిప్పర్ పై కేసు నమోదు.

**వెల్దండ డిసెంబర్ 2 పల్లె వెలుగు దినపత్రిక:** వెల్దండ మండలం కొట్ర చౌరస్తా వద్ద మంగళవారం మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ అశోక్ కుమార్ వాహనాల తనిఖీ చేశారు. కల్వకుర్తి నుండి వెల్దండ వైపు వెళుతున్న ఇసుక టిప్పర్ ను తనిఖీ చేసి ఓవర్ లోడుతో ఉన్నందున చాలాన్ విధించి పోలీసులకు అప్పగించినట్లు ఆయన తెలిపారు. వాహనాలకు సరైన పత్రాలు లేకుండా ఓవర్ లోడుతో వెళితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ విషయంపై ఎస్ఐ కోరుమూర్తిని చరవాణిలో సంప్రదించగా ఇసుక తరలించేందుకు ఎలాంటి అనుమతులు లేకపోవడంతో వంగూరు మండలం జాజాల గ్రామానికి చెందిన టిప్పర్ ఓనర్ రాజిరెడ్డి, డ్రైవర్ మల్లయ్య లపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై కురుమూర్తి తెలిపారు.



# పవన్ సినిమాలను ఒకరు ఆపాలా?

- మ్యాట్నీ నుంచి జనాలే చూడడం మానేస్తారు!: పేర్ని నాని సెటైర్
- కోనసీమకు తెలంగాణ నేతల దిష్టి తగిలిందన్న పవన్ కల్యాణ్
- పవన్ క్షమాపణ చెప్పాలని తెలంగాణ మంత్రి కోమటిరెడ్డి హెచ్చరిక
- కోమటిరెడ్డి ఒక పిచ్చి సినిమాటోగ్రఫీ మంత్రి అంటూ పేర్ని నాని వ్యాఖ్యలు
- పవన్ సినిమాలను మధ్యాహ్నానికే ఎత్తేస్తారని నాని ఎద్దేవా



ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ చేసిన వ్యాఖ్యలతో మొదలైన రాజకీయ దుమారం మరింత ముదురుతోంది. తెలంగాణ, ఏపీ నేతల మధ్య మాటల యుద్ధం తీవ్రస్థాయికి చేరగా, ఈ వివాదంపై వైసీపీ నేత, మాజీ మంత్రి పేర్ని నాని ఘాటుగా స్పందించారు. పవన్ కల్యాణ్ సినిమాలను ఆడనివ్వబోమని హెచ్చరించిన తెలంగాణ సినిమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డిని 'ఒక పిచ్చి సినిమాటోగ్రఫీ మంత్రి' అంటూ అభివర్ణించారు. పవన్ సినిమాలను ఎవరూ ఆపాల్సిన అవసరం లేదని, అవే ఆగిపోతాయని ఎద్దేవా చేశారు.ఇటీవల రాజోలు పర్యటనలో పవన్ కల్యాణ్.. కోనసీమకు తెలంగాణ నేతల దిష్టి తగిలిందని వ్యాఖ్యానించిన విషయం తెలిసిందే. ఈ వ్యాఖ్యలపై తెలంగాణ నేతలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి స్పందిస్తూ, పవన్ తన వ్యాఖ్యలను వెనక్కి తీసుకుని క్షమాపణ చెప్పాలని, లేకపోతే తెలంగాణలో ఆయన సినిమాలు ఎలా విడుదలవుతాయో చూస్తామని హెచ్చరించారు.కోమటిరెడ్డి హెచ్చరికలపై పేర్ని నాని తనదైన శైలిలో స్పందించారు. "పవన్ కల్యాణ్ సినిమాను సినిమాటోగ్రఫీ మంత్రి వచ్చి ఆపాలా? ఆయన సినిమా మార్నింగ్ షో పడితే మ్యాట్నీకి ఆడటమే కష్టం. మధ్యాహ్నానికే దాన్ని ఎత్తేస్తారు. అలాంటిది మంత్రి వచ్చి ఆపాల్సిన అవసరం ఏముంది?... జనాలే చూడడడం మానేస్తారు అని పేర్ని నాని వ్యంగ్యాస్త్రాలు సంధించారు. అతడి సినిమా కొనుక్కున్న డిస్ట్రిబ్యూటర్లు బికారులుగా మారిపోయారు అంటూ వ్యాఖ్యానించారు.ఇదే సందర్భంలో పవన్ నటించిన సినిమా నిర్మాతపై కూడా నాని సంచలన ఆరోపణలు చేశారు. "ఆ సినిమా నిర్మాత ఇప్పటివరకు ప్రభుత్వానికి జీఎస్టీ కూడా కట్టలేదు. అయినా ప్రభుత్వంలో ఉన్న ఒక్క అధికారి కూడా ఇదేంటని ప్రశ్నించలేదు" అని ఆయన విమర్శించారు. మొత్తం మీద, పవన్ చేసిన ఒక్క వ్యాఖ్య ఇప్పుడు రెండు రాష్ట్రాల రాజకీయ నాయకుల మధ్య తీవ్ర మాటల యుద్ధానికి దారితీసింది.



# ఢిల్లీలో జీఎంఆర్ అధికారులతో మంత్రి లోకేశ్ భేటీ...

### విశాఖలో దేశంలోనే తొలి ఏవియేషన్ ఎడ్యుసిటీ
### విశాఖ వద్ద ఏవియేషన్ ఎడ్యుకేషన్ సిటీ ఏర్పాటుపై విస్తృత చర్చ

ఆంధ్రప్రదేశ్‌లో ఏవియేషన్ రంగాన్ని కొత్త పుంతలు తొక్కించే దిశగా రాష్ట్ర ప్రభుత్వం కీలక అడుగులు వేస్తోంది. రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ ఢిల్లీలో విమానాశ్రయాల నిర్మాణ, నిర్వహణ దిగ్గజం జీఎంఆర్ సంస్థ సీనియర్ అధికారులతో సమావేశమయ్యారు. విశాఖపట్నం సమీపంలో దేశంలోనే మొట్టమొదటి 'ఏవియేషన్ ఎడ్యుకేషన్ సిటీ' అభివృద్ధిపై ఈ భేటీలో విస్తృతంగా చర్చించారు. జీఎంఆర్ ఎయిర్‌పోర్ట్స్ భాగస్వామ్యంతో చేపట్టనున్న ఈ ప్రాజెక్టుకు సంబంధించిన సమగ్ర అభివృద్ధి ప్రణాళికను ఈ సందర్భంగా ఖరారు చేశారు.ఈ ఏవియేషన్ ఎడ్యుసిటీ ఏర్పాటుతో విశాఖ ప్రాంతం విమానయానం, ఏరోస్పేస్, రక్షణ రంగాలకు సంబంధించిన విద్య, శిక్షణలకు జాతీయ హబ్‌గా మారనుంది. ఇందుకోసం ప్రత్యేక నైపుణ్యం కలిగిన అంతర్జాతీయ విశ్వవిద్యాలయాలను సైతం రాష్ట్రానికి తీసుకురానున్నారు. ఈ ప్రాజెక్ట్ ఉత్తరాంధ్ర రూపురేఖలను మార్చే గేమ్ ఛేంజర్ అవుతుందని, రాష్ట్రంలో ఏవియేషన్ క్లస్టర్ అభివృద్ధిని మరింత వేగవంతం చేస్తుందని అధికారులు అంచనా వేస్తున్నారు.
ఈ కీలక సమావేశంలో కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడుతో పాటు జీఎంఆర్ సంస్థ సీనియర్ అధికారులు ఎస్జీకే కిశోర్, సి.ప్రసన్న, పీయూష్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# జగన్ ఐదేళ్ల పాలనలో విమానయాన ఖర్చులు...

### రూ.222 కోట్లు!
### గగన విహారానికి జగన్ సర్కార్ భారీ వ్యయం
### కోవిడ్ లాక్‌డౌన్‌లోనూ భారీగా కొనసాగిన వ్యయం
### హెలికాప్టర్ చార్జీల కోసమే రూ.87 కోట్ల చెల్లింపు



ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, వైసీపీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఐదేళ్ల పాలనలో విమాన ప్రయాణాల కోసం పెట్టిన ఖర్చు ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. 2019 నుంచి 2024 మధ్య కాలంలో ఏపీ ఏవియేషన్ కార్పొరేషన్ లిమిటెడ్ (ఏపీఏసీఎల్) ద్వారా ఏకంగా రూ.222.85 కోట్లు వెచ్చించినట్లు తాజాగా వెల్లడైన రికార్డులు స్పష్టం చేస్తున్నాయి. కొవిడ్ లాక్‌డౌన్ సమయంలోనూ ఈ వ్యయం తగ్గకపోవడం గమనార్హం.

ఏడాది వారీగా ఖర్చులు:
2019-20: రూ.31.43 కోట్లు
2020-21: రూ.44 కోట్లు
2021-22: రూ.49.45 కోట్లు
2022-23: రూ.47.18 కోట్లు
2023-24: రూ.50.81 కోట్లు

మొత్తం ఐదేళ్ల ఖర్చును పరిశీలిస్తే... విమానాల చార్జీలకు రూ.112.50 కోట్లు, హెలికాప్టర్ చార్జీలకు రూ.87.02 కోట్లు, ఇతర నిర్వహణ ఖర్చుల కింద రూ.23.31 కోట్లు చెల్లించారు. హెలికాప్టర్ చార్జీల మొత్తాన్ని జీఎంఆర్ ఏవియేషన్ ప్రైవేట్ లిమిటెడ్‌కు చెల్లించినట్లు రికార్డుల్లో ఉంది.
ఈ గణాంకాలు బయటకు రావడంతో అధికార తెలుగుదేశం పార్టీ, గత ప్రభుత్వ తీరును ఎండగడుతోంది. మంత్రి నారా లోకేశ్ పర్యటన ఖర్చులతో పోలుస్తూ టీడీపీ 'ఎక్స్' (ట్విట్టర్) వేదికగా ఓ పోస్ట్ పెట్టింది. "18 నెలలు మంత్రిగా ఉన్నప్పుడు లోకేశ్ తన హెలికాప్టర్/ప్రత్యేక విమాన ప్రయాణాలకు ప్రభుత్వ ఖజానా నుంచి ఒక్క రూపాయి కూడా తీసుకోలేదు. కానీ, 60 నెలలు ముఖ్యమంత్రిగా ఉన్న జగన్ రూ.222 కోట్లు ఖర్చు చేశారు" అని టీడీపీ ఆరోపించింది.

మరోవైపు, సమాచార హక్కు చట్టం కింద అడిగిన ప్రశ్నకు వచ్చిన సమాధానంలో... మంత్రి నారా లోకేశ్ తన హైదరాబాద్ ప్రయాణాలకు సంబంధించిన 77 విమాన టికెట్ల ఖర్చును పూర్తిగా సొంతంగానే భరించారని, ప్రభుత్వ ఖజానాపై ఎలాంటి భారం పడలేదని స్పష్టమైంది. 2

# హిందీలో అడుగు పెట్టాలంటే ఆర్భాటం తప్పనిసరి



## మళయాల నటుడు దుల్కర్ సల్మాన్

హిందీ, మలయాళ చిత్ర పరిశ్రమల మధ్య ఎంతో వ్యత్యాసం ఉందని నటుడు దుల్కర్ సల్మాన్ అన్నారు. హిందీలో ప్రవేశించాలంటే హంగూ..ఆర్భాటంఅవసరం అన్నారు. లేదంటే మనలను కనీసం చూడకూడా చూడరని వ్యాఖ్యానించారు. భాషతో సంబంధం లేకుండా వరుస సినిమాలతో అలరిస్తున్న దుల్కర్ తాజాగా ఓ ఇంటర్వ్యూలో బాలీవుడ్‌లో పనిచేసిన అనుభవాన్ని పంచుకున్నారు. హిందీ సినిమాలో నటించేటప్పుడు పెద్ద స్టార్ అని అనిపించుకోకపోతే వాళ్లు ఎంతో నిర్లక్ష్యం చేస్తారని అన్నారు. తాను బాలీవుడ్‌లో నటించేటప్పుడు నా చుట్టూ ఎప్పుడూ ఇద్దరు వ్యక్తులు ఉండేవారు. నేను స్టార్ అని అందరినీ నమ్మించాల్సి వచ్చింది. లేకపోతే నాకు కనీసం కూర్చోవడానికి కుర్చీ కూడా ఉండదు. మోనిటర్ చూడడానికి స్థలం కూడా ఇవ్వరు. మన చుట్టూ జనాలు ఉంటేనే వాళ్లు మనల్ని గుర్తిస్తారు. లగ్జరీ కారులో వస్తేనే మనల్ని స్టార్ అనుకుంటారు. అలాంటి భావన దురదృష్టకరం. మలయాళ సినిమా సెట్‌లో పరిస్థితి పూర్తి భిన్నంగా ఉంటుంది. ఎక్కువ ఖర్చు ఉండదు. లగ్జరీకి ప్రాధాన్యం ఇవ్వరు. రాష్ట్రంలో ఎన్నో ప్రాంతాల్లో షూటింగ్ చేస్తాం. ఇంటినుంచి అన్నీ తెచ్చుకుంటాం. ఎక్కువగా సొంత ఖర్చులే పెట్టుకుంటాం అని దుల్కర్ అన్నారు. 2018లో దుల్కర్ కార్వాన్ చిత్రంతో హిందీ చిత్ర పరిశ్రమలోకి అడుగుపెట్టారు. ఇటీవలే 'కాంత'తో ప్రేక్షకులను పలకరించారు. సెల్వమణి సెల్వరాజ్ దర్శకత్వం వహించిన ఈ చిత్రం డిసెంబర్ 12 నుంచి నెట్‌ప్లిక్స్ వేదికగా ప్రసారం కానున్నట్లు వార్తలు వస్తున్నాయి.



## సమంత దంపతులు అమెరికాలో సెటిల్ అవుతారా?

రాజ్, సమంతల వివాహంపై గతంలో జ్యోతిష్యుడు చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు వైరల్ అవుతున్నాయి. 2023 జూన్ 27న ఆయన చేసిన ట్వీట్‌లో .. సమంత 2024లో ప్రేమలో పడుతుంది, 2025లో రెండో పెళ్లి చేసుకుంటుంది, 2026లో భర్తతో కలిసి అమెరికాలో సెటిల్ అవుతుందని పేర్కొన్నారు. ఈ జోష్యంలో ముందటి రెండు విషయాలు నిజమవడంతో, ఇప్పుడు మూడో అంశం సమంత 2026లో అమెరికాకు వెళ్లి సెటిల్ అవుతుందా? అని నెటిజన్స్ ముచ్చటించుకుంటున్నారు. ఈ క్రమంలో ప్రశాంత్ కినీ కూడా తాజాగా స్పందిస్తూ, సమంత విషయంలో నేను చెప్పిన జ్యోతిష్యం నిజమైంది అని మరోసారి పోస్ట్ చేశారు. అయితే సమంత 2026లో అమెరికాలో సెటిల్ అయితే?ఆమె సినిమాలకు గుడ్‌బై చెబుతుందా? ఇకపై టాలీవుడ్ ప్రాజెక్టుల్లో కనిపించదా? అంటూ అభిమానులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

## ప్రభాస్ 'రాజా సాబ్' మేనియా మొదలైంది!

**ప్రభాస్-మారుతి కాంబోలో 'ది రాజా సాబ్' చిత్రం**
**సినిమా రన్‌టైమ్ 3 గంటల 14 నిమిషాలు**
**అమెరికాలో అడ్వాన్స్ బుకింగ్స్ ప్రారంభం**
**2026 సంక్రాంతికి జనవరి 9న విడుదల**




పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ అభిమానుల్లో 'ది రాజా సాబ్' ఫీవర్ అప్పుడే మొదలైంది. మారుతి దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ హారర్ కామెడీ ఎంటర్‌టైనర్‌కు సంబంధించి వచ్చిన ఒకే ఒక్క అప్‌డేట్‌తో సోషల్ మీడియాలో సందడి నెలకొంది. అమెరికాలో అడ్వాన్స్ బుకింగ్స్ ప్రారంభం కావడంతో సినిమా రన్‌టైమ్ బయటకు వచ్చింది. ఏకంగా 3 గంటల 14 నిమిషాల నిడివితో ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు రానుండటంతో అంచనాలు అమాంతం పెరిగాయి.

మారుతి దర్శకత్వంలో రూపొందుతున్న ఈ సినిమా షూటింగ్ ఇప్పటికే పూర్తయింది. ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. అమెరికాలోని ప్రముఖ టికెట్ బుకింగ్ వెబ్‌సైట్లలో ఈ సినిమా రన్‌టైమ్‌ను అధికారికంగా ప్రకటించడంతో ఈ విషయం వెలుగులోకి వచ్చింది. సాధారణంగా మారుతి సినిమాలు తక్కువ నిడివితో ఉంటాయి. కానీ, ప్రభాస్ ఇమేజ్‌కు తగ్గట్టుగా భారీ స్థాయిలో ఈ చిత్రాన్ని తీర్చిదిద్దినట్లు తెలుస్తోంది. 'సలార్', 'కల్కి' చిత్రాల తరహాలోనే ఈ సినిమా కూడా సుదీర్ఘ రన్‌టైమ్‌తో ప్రేక్షకులకు పూర్తిస్థాయి వినోదాన్ని పంచనుంది.

ఈ చిత్రంలో ప్రభాస్ సరసన నిధి అగర్వాల్, మాళవిక మోహనన్, రిద్ధి కుమార్ హీరోయిన్లుగా నటిస్తున్నారు. బాలీవుడ్ నటుడు సంజయ్ దత్ కీలక ప్రతినాయకుడి పాత్రలో కనిపించనున్నారు. యోగిబాబు, బ్రహ్మాజీ, మురళి శర్మ వంటి నటులు ఇతర ముఖ్య పాత్రల్లో నటిస్తున్నారు.

నిజానికి ఈ చిత్రాన్ని డిసెంబర్ 2025లో విడుదల చేయాలని భావించినా, పోస్ట్ ప్రొడక్షన్ పనుల కారణంగా 2026 సంక్రాంతి కానుకగా జనవరి 9న విడుదల చేయనున్నట్లు ప్రకటించారు. 2%ఐ, 3ఐ%, ఐమ్యాక్స్ ఫార్మాట్లలో ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. తాజా అప్‌డేట్‌తో ప్రభాస్ ఫ్యాన్స్ ఫుల్ ఖుషీలో ఉండగా, త్వరలోనే ట్రైలర్, పాటల కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 EDITOR; Mahesh Babu
RNI No: APTEL/2012/46499Phone No 9849499960,9059696959 Email id: Pallevelugu@gmail.com